ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఉదయం
విజయవాడ
శనివారం
4-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 32
పుటలు : 4
వెల : 18 పైసలు

1898 నుండి ప్రసిద్ధి గాంచిన పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100 జి.ఎన్.రోడ్ మదరాసు-17

వామపక్షాల బంద్ పిలుపు రాష్ట్రంలో పాక్షికంగా అమలు

కేరళ బంద్

కొచ్చిన్, మే 3 : అధిక ధరలకు, నిరుద్యోగానికి నిరసనగా ప్రతిపక్షాలు నేడు నిర్వహించిన కేరళ బంద్ వల్ల రాష్ట్ర ప్రజా జీవితానికి, కొంతవరకైనా, భంగం కలిగించింది. ప్రయివేటు బస్సులు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రయాణికులకు పూర్తి యిబ్బంది కలిగింది. కాని పోలీసు రక్షణతో తిరిగే గవర్నమెంట్ బస్సులలో ఎక్కడానికి వారు అంతగా ఉత్సాహం చూపలేదు. మొత్తం మీద హోటళ్లు, దుకాణాలు మూత పడ్డాయి. ప్రభుత్వ కార్యాలయాలకు, పరిశ్రమలకు హాజరయినవారి సంఖ్య తక్కువగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రైళ్ల రాకపోకలు మామూలుగా జరిగినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు.

బెంగళూరు, మే 3 : కర్ణాటకలో రైల్వే కార్మిక నాయకులు అయిదుగురు అరెస్టు అయినారు.

హైదరాబాద్, మే 3 : అధిక ధరలకు నిరసనగా సి. పి. ఐ., సి. పి. ఎం. సోషలిస్టు పార్టీ లదితర వామపక్ష, ప్రజాస్వామ్యసంస్థలు నేడు రాష్ట్ర వ్యాపితంగా బంద్‌కు పిలుపు యిచ్చాయి. అయితే విజయవాడ, విశాఖపట్నంలో తప్ప రాష్ట్రంలో మరెచోటా కూడా నేడు బంద్ పిలుపును అంతగా పాటించినట్లు వార్తలు రాలేదు. విజయవాడ, విశాఖపట్నంలో కూడా బంద్ పాక్షికంగా జరిగింది. ఈ రెండు నగరాలలోనూ సైకిళ్ రిక్షాలు, ప్రయివేటు బస్సులు తిరుగలేదు. పారిశ్రామిక సంస్థలు మామూలుగానే పని చేశాయి. రోడ్డు రవాణా సంస్థ బస్సులు నిర్విఘ్నంగా రాకపోకలు సాగించాయి. రాష్ట్ర రాజధాని నగరంలో సహా మిగతా ప్రాంతాలలో పౌరజీవితం మామూలుగానే వున్నది.

పి. టి. ఐ.

తెనాలి

తెనాలి పట్టణంలో నేడు పూర్తి హర్తాల్ జరిగింది. వాణిజ్య సంస్థలు మూసివేశారు.

విజయవాడ బంద్

విజయవాడ, మే 3 : అధిక ధరలకు నిరసనగా తొమ్మిది వామ పక్షాలు యిచ్చిన పిలుపుననుసరించి నేడు పట్టణం బంద్ జరిగింది. వ్యాపార సంస్థలు, దుకాణాలు, కాఫీ హోటళ్ళు మూసివేశారు. సిటీబస్సులు, ఆటోరిక్షాలు, రిక్షాలు తిరుగలేదు. బంద్ ప్రశాంతంగా సాగింది.

విజయవాడ రైల్వే స్టేషను, డివిజనల్ కార్యాలయాలు, కేంద్రప్రభుత్వ కార్యాలయాలు నేడు మామూలుగా ఉద్యోగులు హాజరయారు.

నేటి ఉదయం ఎనిమిది గంటల నుండి మే 17 వరకు రైల్వేస్టేషను, రైల్వే డివిజనల్ కార్యాలయాలు, రైల్వే కాలనీలవద్ద 144వ సెక్షను విధించారు. సినిమాలు మ్యాటనీ ప్రదర్శన వేయలేదు.



బొంబాయి బంద్: రైల్వేవారి మెరుపు సమ్మె

బొంబాయి, మే 3 : ఈ నెల ఎనిమిదవ తేదీన రైల్వే ఉద్యోగులు నిరవధిక సమ్మెను ప్రారంభించినట్లయితే ఏర్పడగల పరిస్థితిని దూరప్రాంతపు ప్రయాణికులు, రైల్వే అధికారులు నేడు చవిచూడగలిగారు. కేంద్ర రైల్వేలోను, పశ్చిమ రైల్వేలోను రైల్వే కార్మికులు ఎక్కడికక్కడ "మెరుపు" సమ్మెలు ప్రారంభించారు. రైల్వే కార్మిక నాయకుల అరెస్టుకు నిరసనగా నేడు బొంబాయి బంద్ జరిగింది. ఈ రెండు కారణాలమూలంగా ఈ రెండు రైల్వేలలోను రైళ్ళ రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. బొంబాయినుంచి బయల్దేరవలసిన పెక్కు రైళ్ళను రద్దుచేయడంతో విక్టోరియాటర్మినస్‌వద్ద, బొంబాయి సెంట్రల్ వద్ద వందలాది ప్రయాణికులు చిక్కుడిపోయారు. పోనీయిండ్లకు తిరిగి వెడదామంటే బంద్ మూలంగా బస్సులుగాని టాక్సీలుగాని లేవు. సిటీబస్సుల కార్మికులు ప్రభుత్వ రవాణా సంస్థ కార్మికులు, టాక్సీ డ్రయివర్లు నేటి బంద్ పిలుపును పూర్తిగా పాటించారు. బొంబాయినుంచి వస్తున్న పెక్కు రైళ్ళను దారిలో గల స్టేషన్‌లవద్ద నిలిపివేశారు. రైల్వేలు యిలాంటి పరిస్థితిని ఎదుర్కొనడం ఇదే మొదటిసారి అని రైల్వే ప్రతినిధి అన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు రైల్వేలు అలస్యంగా నయినా రైళ్ళను నడుపగలిగాయి.

బొంబాయి విమానులలో నేడు ఏలాంటి లావాదేవీలు జరుగ లేదు.

అహ్మదాబాద్, సబర్మతి స్టేషన్‌లలో సిబ్బంది మూకుమ్మడిగా నేడు కూడా పనులకు గైరుహాజరు కావడంతో అహ్మదాబాద్ ఢిల్లీ మీటర్‌గేజి మార్గంలో రైళ్ళ రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి.

ఉత్తర రైల్వేలో సమ్మె లేదట

న్యూఢిల్లీ, మే 3 : ఉత్తర రైల్వే అధికారులు నేటి ఉదయం తమ సిబ్బంది సమ్మె చేయలేదని ప్రకటించారు. ఉత్తర రైల్వే సిబ్బంది సంఘం యీ నెల 6 ఉదయం నుంచి నిరవధిక సమ్మెకు పిలుపు యిచ్చింది.

రైల్వే మంత్రి ప్రతిపాదనకు కార్యాచరణసంఘ తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 3 : అఖిలభారత రైల్వే సిబ్బంది సమస్యలు తన సమ్మెనోటీసును ఉపసంహరించుకుంటే, రైల్వే సిబ్బంది ప్రతినిధులతో చర్చలు కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నామని రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చేసిన ప్రతిపాదనను రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం తాలూకు కార్యాచరణ సంఘం నిర్నిబంధంగా తిరస్కరించింది.

సమాలోచనలు జరపాలని ప్రభుత్వం గట్టిగా భావిస్తున్నట్లయితే రైల్వే సిబ్బందిని, వారి నాయకులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని కూడా కార్యాచరణ సంఘం నేడు జారీ చేసిన ఒక ప్రకటనలో కోరింది.

తమ కోరికలను సాధించుకునేందుకు సమ్మెచేయడంపని రైల్వే సిబ్బందికి ఇప్పుడు గత్యంతరం లేదు. ప్రస్తుత సమ్మెకు ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించవలసి ఉంటుంది"అని కూడా ఆ ప్రకటన తెల్పింది.

మే 8వ తేదీన ప్రారంభం కానున్న సమ్మెకు ఉద్రుతంగా సన్నాహాలు జరుపవలసిందని రైల్వే సిబ్బందికి కార్యాచరణ సంఘం విజ్ఞప్తి చేసింది.

మంతనాలు కొనసాగుతుండగా రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం కన్వీనర్ శ్రీ జార్జిఫెర్నాండెజ్ దవుర్జన్యాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని రైల్వే మంత్రి చేసిన ప్రకటనకట్టుకథ అని కార్యాచరణ సంఘం విమర్శించింది.

రైల్వేసిబ్బంది సమాళ్య ప్రకటన

రైల్వేబోర్డుతో నిన్న జరుగవలసిన చర్చలకు తమ ప్రతినిధులు హాజరుకాలేదని వచ్చిన మాచనలను అఖిలభారత రైల్వే సిబ్బంది సమాళ్య నేడు ఖండించింది.

సమాళ్య అధ్యక్షుడు శ్రీ జార్జిఫెర్నాండెజ్, అఖిలభారత రన్నింగ్ స్టాఫ్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బి. కె. బారువా (ప్రస్తుతం ఏ శిక్షణ శిబిరంలో ఉన్నారు)ల తరపున శ్రీ ప్రియగుప్తా ఒక ప్రకటన చేస్తూ, రైల్వే బోర్డుతో చర్చలు జరపడానికి శ్రీమతి పార్వతీకృష్ణన్‌ను, మరోక ప్రతినిధికి పూర్తి అధికారం ఇవ్వబడిందన్నారు. ఈ విషయం రైల్వేబోర్డుకు తెలుసుననీ, అయినప్పటికీ వారు బుద్ధిపూర్వకంగా తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారనీ కూడా ఆయన తెల్పారు.

భిలాయ్‌లో ఉత్పత్తి కత్తిరింపు

రాయ్‌పూర్, మే 3 : రైల్వే సమ్మెవల్ల బొగ్గు సప్లయికి భంగం కలగవచ్చునని భిలాయ్ ఉక్కుఫ్యాక్టరీ భద్రత — నిర్వహణ దృష్ట్యా దానిలోని ఆరు బ్లాస్ట్ ఫర్నేసులలోను మూడు నాలుగు మాత్రమే నేటినుంచి ఉత్పత్తిని కొనసాగించగలమని జనరల్ మేనేజరు శ్రీ పి. ఆర్. అహూజా ప్రకటించారు. ఫ్యాక్టరీలో ప్రస్తుతం ఆరురోజులకు సరిపోయే బొగ్గునిల్వలు మాత్రమే వున్నాయి.

మదురైలో ఎం.జి.ఆర్. నిరాహారదీక్ష

మదురై, మే 3: ప్రముఖ సినిమానటుడు, అన్నా డి. ఎం. కె. నాయకుడు అయిన శ్రీ ఎం. జి. రామచంద్రన్ తమ పార్టీకి, పి.సి.ఐ., పి. పి. ఐ. (ఎం.) సోషలిస్టు పార్టీ, తమిళనాడు ముస్లింలీగ్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, రాజాజీ స్వతంత్రపార్టీలకు చెందిన మరో 31 మంది ఇతరులతో కలసి, ఈ ఉదయం 8 గంటలకు ఇక్కడి తిలక్‌వాకల్లో ధరల పెరుగుదలకు నిరసనగా పదిగంటలపాటు కొనసాగే నిరాహారదీక్ష ప్రారంభించారు.

జనసమూహాన్ని అదుపు చేసేందుకు పోలీసులు తగు ఏర్పాట్లు చేశారు. నిరాహార దీక్ష జరుపుతున్న శ్రీ రామచంద్రన్‌ను మాజీ [illegible] ప్రసంగించారు. [illegible] అదుపు చేయడంలో [illegible] లోపాలు తలెత్తాయి. [illegible] ప్రసంగించారు. [illegible] ఐదుగురు ఇతర మార్గాలకు [illegible]

న్యూఢిల్లీ, మే 3 : భారత, చైనా దౌత్య ప్రతినిధులు వున్నారు. అందులో రెండు దేశాలమధ్య వ్యాపార సంబంధాలకు తగిన మార్గాలు కలవని నేడు 'లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

రైళ్ల నడకకు రాష్ట్రప్రభుత్వం కట్టుదిట్టాలు

హైదరాబాద్, మే 3 : బొగ్గు, చమురు, ఆహారధాన్యాలను రవాణా చేసే గూడ్సు రైళ్లకు ప్రాముఖ్యాన్ని యిస్తూ ముఖ్యమైన రైళ్లన్నీ నడిచేటట్లు చూడడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కృతనిశ్చయంతో ఉన్నది. ఒక రాజధాని నుంచి మరో రాష్ట్ర రాజధాని నగరానికి నడిచే ప్రయాణికుల రైళ్ల రాకపోకలకు విఘ్నం లేకుండా చూడడానికి శాయశక్తులా కృషి జరుగగలదని అధికార వర్గాలవారు అన్నారు.

విదేయులైన సిబ్బందికి రక్షణ కల్పించడానికి ప్రభుత్వము చర్యలు తీసుకున్నది. విదేయులను ఉద్యోగులు సమ్మెదారులు బెదిరించకుండా రక్షించడానికి రైల్వే అధికారుల వద్ద పోలీసు కావలి ఏర్పాటయింది. రైలుమార్గాలను విధ్వంసక చర్యలనుంచి కాపాడడానికి సంచార గస్తీ దళాలు కూడా ఏర్పాటయినాయి. హైదరాబాద్, విజయవాడ మొదలైన చోట్ల రైల్వేలకు చెందిన ముఖ్య విభాగాల రక్షణకు చర్యలు తీసుకొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టరు రాజబహదూర్ గౌరు ఒక ప్రకటన చేస్తూ రైల్వే కార్మిక నాయకులను అరెస్టు చేయడం రెచ్చగొట్టటమేనన్నారు.

రైల్వే కార్మిక నాయకుల అరెస్టును సిటీ ట్రేడ్ యూనియన్ కవున్సిల్ కూడా ఖండించింది.

—:o:—

లోక్‌సభ సమావేశాలు

న్యూఢిల్లీ, మే 3 : లోక్‌సభవారు పైనాన్సు బిల్లును చర్చించి, ఆమోదించడానికిగాను శనివారం కూడా సమావేశం అవుతున్నారు.

మరో 26 మంది అరెస్టు

హైదరాబాద్, మే 3 : ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద, యితర చట్టాల క్రింద మరి 26 మంది రైల్వే కార్మిక నాయకులను పోలీసులు నేడు అరెస్టు చేయడంతో ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు అరెస్టు అయిన రైల్వే కార్మిక నాయకులు సంఖ్య 69కి పెరిగింది.

రైల్వేలలో పరిస్థితి మామూలుగానే ఉన్నది. సికింద్రాబాద్—బొంబాయి ఎక్స్‌ప్రెస్ మాత్రం ఆరు గంటలు ఆలస్యంగా బయలుదేరింది. రైల్వే కార్యాలయాలు మామూలుగానే పనిచేస్తున్నాయి.

శాంతియుతంగా ఆందోళన సాగాలి

మద్రాసు, మే 3 : అరెస్టు అయిన రైల్వే నాయకుల విడుదలకు, ఆరుమాసాల క్రితం కోర్కెల పత్రం మద్దతుకు అనువుగా "దవుర్జన్యాలకు—శాంతిభద్రతలకు భంగం కలిగే పరిస్థితులు తీసుకురాకుండా రైల్వే ఉద్యోగులు ఆందోళన సాగించాలన్న రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం (దక్షిణ మండలం) కన్వీనరు శ్రీ ఎం. నమశ్శివాయ నేడొక విజ్ఞప్తి ప్రకటన చేశారు.

పరిష్కారానికి రానడానికి అనువుగా సమాలోచనలు సాగడానికి వీలు కలిగించే వాతావరణం సృష్టించడానికిగాను అరెస్టు చేసిన రైల్వే నాయకులనందరినీ విడుదల చేయాలని కూడా ఆయన ప్రధానమంత్రికి, రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

దక్షిణ రైల్వే కార్మికుల సమ్మె

మద్రాసు, మే 3 : దేశవ్యాప్తంగా రైల్వే నాయకుల అరెస్టులకు నిరసనగా దక్షిణ రైల్వే కార్మికులు నేటి ఉదయం అకస్మికంగా సమ్మె జరిపారు. సెంట్రల్ స్టేషన్ నుంచి, ఎగ్మూర్ నుంచి బయటి ప్రాంతాలకు వెళ్లవలసిన రైళ్లనన్నింటిని రద్దు చేశారు. మద్రాసుకు బయలుదేరివెళ్లిన రైళ్లను దారిలో గల స్టేషన్ల వద్ద నిలిపివేశారు. ఇవారు విద్యుత్ రైళ్లను కూడా రద్దు చేయడంతో తాంబరం స్టేషనుకు, బీచ్ స్టేషనుకు మధ్య గల పెక్కు స్టేషన్‌లలో ప్రయాణికులు చిక్కుపడిపోయారు.

కార్మికులు, అరెస్టు అయిన తమ నాయకులను వెంటనే విడుదల చేయాలనికోరుతూ ఎగ్మూర్ స్టేషన్ వద్ద ప్రదర్శనలు జరిపారు. పోలీసులు బాష్పనాయువును ప్రయోగించి వారిని చెదరగొట్టారు.

దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తమ టిక్కెట్లను వాపసు చేసి పూర్తి మొత్తాన్ని ముదరా పొందవచ్చునని అధికారులు ప్రకటించారు. దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు, డివిజనల్ మేనేజరు కార్యాలయములో మూడవ తరగతి, నాల్గవ తరగతి ఉద్యోగులు అందరు కూడా కార్యాలయాల నుంచి నిష్క్రమించారు.

పెరంబూర్ ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ వర్క్‌షాపులు, సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్ విభాగాల కార్మికులు పెద్ద పూరేగింపు జరిపారు. అయితే ఆ పూరేగింపు జనరల్ మేనేజర్ కార్యాలయము దావునకు రాగానే పోలీసులు అటకాయించారు.

"పాలవాడు రోజూ ఆలస్యం చేస్తున్నాడు కదా యిప్పుడు చదివిన ఆ పాలిచ్చే యంత్రం ఒటి కొనరాదటండీ మనకి యిబ్బంది ఉండదూ!"

ధాన్యాల అక్రమ రవాణా : పెద్దయెత్తున సరకు స్వాధీనం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మే 3: గుంటూరులో ఒక దుకాణంలో ఎనిమిది బస్తాలు మార్కెట్‌లో విక్రయిస్తున్నందుకు ఏప్రిల్ 26 న నిఘా విభాగం అధికారులు ఆ దుకాణదారుని అరెస్టు చేశారు. రు. 23 వేల విలువ గల వనస్పతి వేరుశనగ నూనెను స్వాధీనపరుచుకుని కేసు పెట్టారు.

నక్కరాజుపల్లి రోడ్డుపై ఏప్రిల్ 28 న ఒక లారీని పట్టుకున్నారు. ఆ లారీలో క్రింద 50 బస్తాల బియ్యం, పైన అగ్గిపెట్టెల పెట్టెలు వున్నవి. సరకును, లారీని స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్టు చేసి కేసు పెట్టారు.

నిజామాబాద్ జిల్లానుంచి రెండెడ్లబళ్లలో మహారాష్ట్రకు దొంగరవాణా అవుతున్న 27 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు. బండ్లి వారిని అరెస్టు చేసి కోటగిరి పోలీసు స్టేషనులో కేసు నమోదు చేశారు.

తూర్పు గోదావరి జిల్లా కట్లమర్రులో ఒక రైసు మిల్లు పై గత నెల 30 న దాడి చేసి 475 క్వింటాళ్ల ధాన్యం 249 క్వింటాళ్ల బియ్యం, 18 క్వింటాళ్ల నూకలు పట్టుకుని మిల్లు యజమానిని, గుమాస్తాను అరెస్టు చేసి పోలీసు కేసు పెట్టారు.

మెదక్ జిల్లాలోని ఎలోగి నుంచి కర్నాటకకు రాష్ట్రానికి దొంగరవాణా అవుతున్న 40 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకుని అధికారులు స్వాధీనపరుచుకున్నారు. 20 మందిని అరెస్టు చేసి కేసు పెట్టారు.

ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి సిబ్బంది సమ్మె విరమణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 3 : ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి ఉద్యోగులు 50 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మెను పరిష్కారం కుదిరిన దరిమిలా మొన్న విరమించారు.

ప్రసూతి ఆస్పత్రి నర్సుల లాంఛనపు సమ్మె

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 3 : ఆరుగంటల షిఫ్టు పద్ధతిని అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి నర్సులు మొన్న రెండుగంటలపాటు లాంఛనపు సమ్మె జరిపారు. రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లుకు వారు ఒక వినతిపత్రం సమర్పించారు.

రాజ్యసభ సమావేశాలు పొడిగింపు

న్యూఢిల్లీ, మే 3 : రాజ్యసభ ఇప్పటి సమావేశాలు రెండు రోజులు అంటే మే 13వ తేదీవరకు పొడిగించారు. మామూలుగా 10వ తేదీతో ముగింపు కావలసింది. అవసరాన్నిబట్టి 14వ తేదీన కూడా సభ జరగవచ్చునని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సూచించారు.

లోక్‌సభలో వామపక్ష సభ్యుల వాగ్యుద్ధం: సభనుంచి నిష్క్రమణ

న్యూఢిల్లీ, మే 3 : నేడు లోక్‌సభలో వామపక్షాలకు చెందిన ప్రతిపక్ష నాయకులు ఢిల్లీ బంద్‌పై దృష్టిని కేంద్రీకరింపజేయటానికిగాను 20 నిముషాలసేపు వాగ్వివాదాలు జరిపి, నిరసన తెలియజేస్తూ సభనుంచి నిష్క్రమించారు.

శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ (సి. పి. ఐ.) ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశవ్యాపితంగా జరుగుతున్న నిరసన ప్రదర్శనలను సభవారి దృష్టికి తీసుకురావాలని తాము కోరుతున్నామన్నారు.

సభనుంచి నిష్క్రమించినవారిలో సి.పి.ఐ, సి. పి. ఎం., సోషలిస్టుపార్టీలు— ఆర్. ఎస్. పి. లు వున్నాయి.

కాంగ్రెస్ సభ్యులు నిరంతరం అడ్డు తగలగా, ప్రతిపక్షసభ్యులు ఒక్కొక్కసమయంలో ఒకేదపాగా మాట్లాడుతూ, ధరల పరిస్థితిని పరిష్కరించడంలో ప్రభుత్వం అసమర్థంగా ఉందని ఆరోపించారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (సి. పి. ఐ.) శ్రీ సమరగుహ (సోషలిస్టు) శ్రీ సమర్ ముఖర్జీ (సి. పి. ఐ—ఎం.) ప్రజాసమస్యలపట్ల ప్రభుత్వానికి సదవగాహనలేదని ఆరోపించారు.

శ్రీ శంకర్‌దయాల్‌సింగ్ (కాంగ్రెస్) అధికారపక్షం పార్శ్వధ్వాసాలమధ్య ఢిల్లీ ప్రజలకు బంద్ పిలుపు అవసరంలేదన్నారు.

శ్రీ ఎ. బి. వాజపేయి (జనసంఘ్) శ్రీ పీలూ మోడీ (స్వతంత్ర) ఢిల్లీలో 144వ సెక్షన్ విధింపును విమర్శించారు. శాంతియుతంగా నిరసన తెలియజేసే అధికారం ప్రజలకు వుండాలన్నారు.

దక్షిణమధ్య రైల్వేలో ప్రశాంత స్థితి

హైదరాబాదు, మే 3 : దక్షిణ మధ్య రైల్వేలో పరిస్థితి ప్రశాంతంగా వుందని, అధికారుల మామూలుగా పనిచేస్తున్నదని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది. అయితే సికింద్రాబాదు—బోంబాయి ఎక్స్‌ప్రెస్‌లు గత రాత్రి బయలుదేరినవి ఆరుగంటలు ఆలస్యంగా నడుస్తున్నవి.

లాంచీ బోల్తా : 100 మంది జనం గంగపాలు

ఢాకా, మే 3 : ఇక్కడకు సుమారు 40 కి.మీ.మీటర్లు ఆగ్నేయంగా మొన్న గాలివాన తాకిడికి మేఘనాదిలో ఒక నాటూరు లాంచీ బోల్తాకొట్టి ఎందమంది గంగపాలైనట్లు తెలియవచ్చింది.

ప్రమాదానికి గురియైన వారి సంఖ్య 200 వరకు ఉంటుందని అందిన వార్తలు ఇంకా [illegible]

ధృవపడలేదు.

నిన్నటివరకు నాలుగు మృతదేహాలు దొరికినవనీ, మరో నలుగురు వ్యక్తులను ఆస్పత్రిలో చేర్చడం జరిగిందనీ అధికార వర్గాలవారు తెల్పారు. 150 మందికి పైగా జనం నదిని ఈదుకుని సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నట్లు కూడా అధికారవర్గాలవారు పేర్కొన్నారు.

రైల్వే కార్మిక నాయకులు మొత్తం 700 మంది అరెస్టు

న్యూఢిల్లీ, మే 3 : రైల్వే సిబ్బంది ఈ నెల 8 నుంచిసమ్మెకు బెదిరింపునిచేసిన దృష్ట్యా 2 వ తేదీ తెల్లవారజామునుంచి దేశంమొత్తం మీద (శ్రీ జార్జి ఫెర్నాండజు, అఖిలభారతీయ రైల్వే సిబ్బంది ఫెడరేషన్ లక్ష్యకర్తలు సహా మొత్తం 700 మంది రైల్వేసిబ్బంది నాయకులను అరెస్టు చేశారు. రాష్ట్రాలవారీగా పంజాబ్‌లో 115, గుజరాతులో 105, పశ్చిమ బెంగాల్‌లో 100, హర్యానాలో 105 ఆంధ్రప్రదేశ్‌లో 63, ఒరిస్సాలో 43, యు. పి. లో 12, ఢిల్లీలో 19 మందిని అరెస్టు చేశారు.

బాంబే రైల్వేమ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ వి. ఆర్. మంగ్లీ, ఆయనకుమారుడు సహా 16 మంది యూనియన్ నాయకులను బొంబాయిలో అరెస్టు చేశారు. శ్రీ మంగ్లీ గుండెపోటువల్ల మరణించారు. ఆయన కుమారుని విడుదల చేశారు.

జబ్‌పెడ్‌పూర్‌లో అరెస్టు అయినవారిలో రైల్వే సిబ్బంది సమన్వయ సంఘం సభ్యులు శ్రీ సెస్‌గుప్తా, శ్రీ ఎస్. కె. బెనర్జీ, శ్రీ పి. సి. బెనర్జీ కూడా వున్నారు.

దక్షిణాదిని అరెస్టు అయినవారిలో శ్రీ ఎస్. పి. భట్టాచార్య (సి.పి.ఐ.ఎం.) శ్రీ కె. ఎల్. వాగ్ (దక్షిణ మధ్య రైల్వే) శ్రీ పి. రామచంద్రన్ నాయర్ (దక్షిణ రైల్వే) శ్రీ కె. నాయర్ (దక్షిణ రైల్వే) ప్రభృతులు వున్నారు.

ఒరిస్సాలో

భువనేశ్వర్, మే 3 : ఒరిస్సాలోని వివిధ ప్రాంతాలలో 47 ట్రేడ్‌యూనియన్ నాయకులను, అందులో పెద్దు మంది రైల్వే కార్మిక నాయకులను అరెస్టుచేసినట్లు అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది. అరెస్టుఅయిన వారిలో సి. పి. ఎం., సోషలిస్టు పార్టీ, సోషలిస్టుయూనిటీ సెంటర్ నాయకులువున్నారు.

పాండుచ్చేరిలో

పాండుచ్చేరి, మే 3 : ధరల పెరుగుదలకు నిరసనగా వామపక్షాలవారు దేశవ్యాపితంగా ఆందోళనకు ఇచ్చిన కార్యక్రమంలో భాగంగా అన్నా డి. ఎం. కె., ముస్లింలీగు, సి. పి.ఐ., సి. పి. ఎం. లకు చెందిన 500 మంది కార్మికులు నేడిచ్చట నిరాహారదీక్ష జరిపారు. అన్నా డి. ఎం. కె. మాజీమంత్రులు శ్రీ రామచంద్రన్, శ్రీ వెంకటస్వామికూడా ఈ నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

పొగాకు ఎగుమతుల విధానం: లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 3 : పొగాకు ఎగుమతులను ఏకోన్ముఖం చేయాలన్న ప్రతిపాదన ప్రస్తుతం లేదని నేడు లోక్‌సభలో వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. సి. జార్జి శ్రీ పి. వెంకటసుబ్బయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఒక సంస్థ ద్వారా ఎగుమతి చేసే పొగాకుల విక్రయంలో ఎగుమతి సంస్థలు వాటా పొందడానికి అనుమతించాలా లేదా అనే విషయమయి ప్రభుత్వం నియమించిన సంఘం త్వరలో తన సిఫారసులను అందజేయగలదని, అప్పుడు ప్రభుత్వము ఒక నిర్ణయానికి రాగలదని శ్రీ రామ్‌గోపాలరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానంగా చెప్పారు.

అభ్రకం ఎగుమతులో ప్రభుత్వ సంస్థ అయిన ఖనిజ, లోహాల వాణిజ్య సంస్థకు 30 శాతం మేరకు వాటాలు కలవని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో బంద్

కొత్తగూడెం, మే 3 : కొత్తగూడెంపట్టణంలో నేడు పూర్తిగా బంద్ జరిగింది. దుకాణాలు అన్నీ మూసివేశారు.

గుంటూరు

గుంటూరు పట్టణంలో నేడు పూర్తిగా బంద్ జరిగింది. దుకాణాలు, కాఫీహోటళ్లు, పాకాకు కంపెనీలు మూసివేశారు. ఎలాంటి లావాదేవీలు జరుగలేదు. స్వ.వి.

చీరాల

చీరాల పట్టణంలో నేడు పూర్తి హర్తాల్ జరిగింది. దుకాణాలు, హోటళ్లు మూసివేశారు. బ్యాంకులు కూడా పనిచేయలేదు. రిక్షాలు తిరుగలేదు. స్వ.వి.

కువైట్‌కు మాంసం ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ, మే 3 : బొంబాయి నుంచి కువైట్‌కు 1973—74 సంవత్సరంలో 1485 టన్నుల మాంసం ఎగుమతి చేయబడింది. దీనివిలువ రు. 77 లక్షలు.

1972 లో 79వ టన్నుల మాంసం ఎగుమతి చేయబడింది. పశుగ్రాసం రేట్లు పెరిగిన ఫలితంగా 1973 లో మాంసం రేట్లు కూడా పెరిగినవని నేడు లోక్ సభలో ప్రకటించబడింది.

భూసంస్కరణల చట్టాలకు రాజ్యాంగ రక్షణ

న్యూఢిల్లీ, మే 3 : 15 రాష్ట్రాల భూసంస్కరణల చట్టాలను గురించి కోర్టు దావాలకు అవకాశం లేకుండా చేయడానికి రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా వానికి రాజ్యాంగ రక్షణ ఇవ్వడానికి ఉద్దేశించిన బిల్లును వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోక్ సభలో ప్రతిపాదించారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే : 3: విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 104 డిగ్రీలు. (ఫారన్‌హీట్).

బంద్‌వల్ల వివాహాలకు గర్భిణీ స్త్రీలకు చిక్కులు

సైకిల్ ఎక్కిన మంత్రి

బెంగుళూరు, మే 3 : రాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. ఎం. కృష్ణ కొంతకాలం క్రితం సైకిల్ ఉపయోగించిన సంఘటనపై నిన్న కర్ణాటక శాసన సభలో వినోదకర మైన ప్రస్తావన వచ్చింది.

శ్రీ కృష్ణ ఎన్నిసార్లు సైకిల్ ఉపయోగించారని ఒక సభ్యుడు ప్రశ్నించగా, తమకు ఆ విషయాలు తెలియవనీ, అసలే పర్యాయాలు ఆయన సైకిల్ ఉపయోగించి ఉండవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్సులవన్నారు.

శ్రీ కృష్ణ ఎన్నిసార్లు బరువు తగ్గారు అని మరొక సభ్యుడు ప్రశ్నించగా, బరువు ఏమి తగ్గలేదని ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

ప్రశ్న : అయిన ఎంత పెట్రోలు ఆదా చేశారు.

సమాధానం : మంత్రులకు ఇందువిషయం రు. 350 లు భత్యం లభిస్తున్నది. వారు ఆ మొత్తంలో ఏమైనా ఆదాచేస్తే దానిలో ప్రభుత్వానికి నిమిత్తం లేదు.

ప్రశ్న : పెట్రోలు ఆదా చేసేందుకు సదుక ప్

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ శు. త్రయోదశి:

1974 వ సం. మే 4 శనివారం శని: శు. త్రయోదశి: వ. 3.32, హస్త: వ. 10.42 వర్జ్యం: సా. 6.38 మొదలు 8.13 వరకు.

1974 వ సం. మే 5 ఆదివారం అది: శుద్ధ చతుర్దశి: వ. 2.24, చిత్త: వ. 10.31. వర్జ్యం: రా. 4.11 మొదలు 5.48 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నెరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపదముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. వైశాఖ శు. త్రయోదశి: శనివారం

ఇరాన్ – భారతదేశం

—:o:—

ఇరాన్ పాకిస్తాన్‌కి సన్నిహిత మయిన దేశమయినప్పటికీ ఇటీవల భారతదేశంతోకూడా స్నేహంగా ఉంటోంది. ప్రపంచం అంతటా ఏర్పడిన పెట్రోలు లేక చమురు కొరత కొన్ని అరబ్బు దేశాలతో బాటు ఇరాన్ పలుకుబడిని కూడా బాగా పెంచ గలిగింది. ఇరాన్ అధిపతి షహన్‌షా తమ దేశం చమురు [illegible] సహాయం సహాయంతో ఆయుధ బలాన్ని అత్యధికంగా అభివృద్ధి చేసుకుంటున్నారు. ఇతర రంగాలలో అభివృద్ధి కోసం కూడా ఇరాన్ తీవ్రంగా కృషి చేస్తోంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలతో ఇరాన్‌కి ప్రత్యేకమయిన సంబంధాలు ఉన్నాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల విధానాలని దృష్టిలో ఉంచుకుని భారతదేశం ఇరాన్‌తో మైత్రిని పెంపొందించు కొనటానికి ప్రయత్నించటంలో ఆశ్చర్యం లేదు. ఈ విధంగా భారతదేశం చమురు అవసరాలు కొంతవరకయినా తీరే అవకాశాలు హెచ్చు అవుతాయి. భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇరాన్ వెళ్లి రావటం వలన ఈ రెండు దేశాలమధ్య వ్యాపారం ఎక్కువ కావచ్చు. నౌకా రవాణా, ఇనుము ఉత్పత్తి, ఇరాన్ ద్రవ్య సహాయం మొదలయినవంశాలు ఇరాన్, భారత దేశాలమధ్య సహకారాన్ని పెంచ గలవు. ఇరాన్ తన క్రూడ్ ఆయిల్ లేక ముడి చమురు సరఫరాని అధికం చెయ్యటానికి అంగీకరించిందిట. ఇది కనుక జరిగినట్లయితే దేశంలో నూనె శుద్ధి కర్మాగారాల సంఖ్యని ఎక్కువ చెయ్యవచ్చునేమో పరిశీలించి చూడాలి. ఈ విధంగా ప్రాంతీయాభివృద్ధిని ప్రోత్సహించవచ్చు సిమెంటువంటి ముడిసరుకుని కూడా ఇరాన్ భారతదేశం వద్ద కొనటానికి సిద్ధంగా ఉందని తెలుస్తోంది. భారతదేశంలో ఎన్నో అంశాల ఉత్పత్తి అసంతృప్తికరంగా ఉంది కనుక వాటి ఎగుమతులు పెరిగినట్లయితే దేశంలో కొరతలు సయితం పెరుగుతాయి. ఇరాన్, భారత దేశాలకి కలిపి ఒకే విపణి ఉండవచ్చుననే ప్రతిపాదన ప్రధాన మంత్రి ఇరాన్ వెళ్లిరావటం వలన ఫలించినట్లు తోచదు. ఇరాన్ షహన్‌షా ఎంత ఉదారమయిన స్వభావంకలవాడయినప్పటికీ ఆయన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ లేదని అంగీకరించాలి. ఆయన కొంత కాలంగా ప్రాచీన వైభవాలనిగురించి అధికంగా ఆలోచిస్తున్నాడనటానికి సాక్ష్యం లేకపోలేదు. ఇరాన్‌తో భారతదేశం వ్యాపారాన్ని పెంచుకొన్నంత మాత్రాన కలిగే ప్రమాదం ఏమీ కనిపించదు.

ఇరాన్‌రాజుతో చర్చలపట్ల శ్రీమతి గాంధి సంతృప్తి

న్యూఢిల్లీ, మే 3: ఇరాన్ పర్యటన సత్ఫలితాలను యిచ్చిందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సంతృప్తి వెల్లడించారు.

ఇరాన్ పర్యటన ముగించుకొని శ్రీమతి గాంధి నిన్న ఇక్కడకు తిరిగివచ్చారు. వివిధ సమస్యలపై ఉభయ దేశాల అభిప్రాయాలను పరస్పరం తెలుపుకొనడం తన పర్యటన లక్ష్యమని ప్రధానమంత్రి పత్రికలవారితో చెప్పారు.

ఆసియాలో ప్రాంతీయ ఆర్థిక సహకారం గురించి ఒక విశేషరీతి ప్రస్తావించగా, ఆమె సమాధానమిస్తూ ఇది ఇంతవరకు ప్రతిపాదన రూపంలోనే కలదని కార్యరూపం దాల్చలేదని అన్నారు.

ప్రాంతీయ సహకారాన్ని తాను ఎల్లప్పుడూ సమర్థిస్తానని, బయట దేశాలు తమ సమస్యలను పరస్పర సహకారముతో పరిష్కరించుకొనడం సముచితమేనని ఆమె అన్నారు.

మరొక ప్రశ్నకు ప్రధానమంత్రి సమాధానమిస్తూ హిందూ మహాసముద్రాన్ని శాంతిమండలంగా చేయాలన్న ఆకాంక్ష ఇరాన్ రాజుకు ఉన్నదని చెప్పారు.

భారత్ సందర్శించవలసిందన్న తమ ఆహ్వానాన్ని ఇరాన్ రాజు అంగీకరించారని ఆయన బహుశా ఈ ఏడాది చివరి భాగంలో భారత్ రావచ్చునని ప్రధానమంత్రి తెలియజేశారు.

—:o:—

కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీ అమలు ప్రగతి సమీక్ష

కాకినాడ, మే 3: కాకినాడలో నాగార్జున ఎరువుల కంపెనీచే నెలకొల్పబడే ఎరువుల కంపెనికి సంబంధించిన స్థల సేకరణ, నత్రజని ఎరువుల తయారీ, ఆర్థికపరమయిన అంశాలు తదితర అంశాలను గురించి నిన్న యిక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. రంగా వారి అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో పరిశీలన జరిగింది.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ఎ. ఎ. బేగ్ నాగార్జున ఎరువుల కంపెనీ డైరెక్టర్ శ్రీ టి. సి. నారాయణ, రాష్ట్ర ఎరువుల అధికారి కెప్టెన్ సత్యానందం, తదితర అధికారులు ఈ సమావేశానికి హాజరైనారు. పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. ఎల్. నరసింహారావు వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

సమ్మెనోటీసు ఉపసంహరిస్తే నాయకులవిడుదల: మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, మే 3: రైల్వే సిబ్బంది నాయకుల సమ్మె నోటీసును ఉపసంహరిస్తే అరెస్టయిన రైల్వే కార్మిక నాయకులను విడుదల చేసి, వారితో తిరిగి సంప్రతింపులు ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధపడగలదని రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నిన్న లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ జార్జి ఫెర్నాండెస్ తదితర రైల్వే సిబ్బంది నాయకుల అరెస్టును శ్రీ మిశ్రా సమర్థిస్తూ, సంప్రదింపుల్లో వ్యతిరేక శైలి రీతి అవలంబించి, రైల్వే సిబ్బందిని హింసకు పురికొల్పుతున్న శ్రీ ఫెర్నాండెస్‌యే ఈ చర్యకు కారకులని అన్నారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ జ్యోతిర్మయి బోసు ప్రతిపాదించిన వాయిదా తీర్మానం పై అయిదు గంటల పేపు జరిగిన చర్చలో జోక్యం చేసుకుంటూ శ్రీమిశ్రా పై విషయాలు చెప్పారు.

అరెస్టులు జరిపినందుకు ప్రభుత్వాన్ని అభిశంసించడానికి ప్రతిపాదించబడిన ఈ వాయిదా తీర్మానం ప్రతిపక్ష సభ్యుల నిరసన కేకల మధ్య 119—28 వోట్ల తేడాతో వీగి పోయింది.

మే 8 వ తేదీనుంచి దేశ వ్యాప్తంగా రైల్వే సిబ్బంది జరపదలచిన సమ్మెను నివారించడానికి సంప్రతింపులు జరుగుతుండగానే శ్రీ ఫెర్నాండెస్ తదితర నాయకులను అరెస్ట్ చేసి ప్రభుత్వం పరిస్థితిని మరింత తీవ్రం చేస్తున్నదని చర్చ సందర్భంగా యావత్ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాయకులను విడుదలచేసి, సంప్రదింపులను ప్రారంభించాలని వారు కోరారు.

ప్రతిపక్షం ఆరోపణలను కాంగ్రెస్ సభ్యులు తిరస్కరిస్తూ, రైల్వే సిబ్బంది తలపెట్టిన సమ్మె రాజకీయ ప్రేరితమేనని అన్నారు.

అరెస్టుల పై గలభాతో ప్రశ్నోత్తరాల కాలంలో అధిక సమయం గడచి పోయిన తర్వాత వాయిదా తీర్మానం స్వీకరించబడింది.

రాజ్యసభలో ఈ సమస్యపై వాకవుట్ కూడా జరిగింది. సమ్మె బెదిరింపు, అరెస్టులపై నేడు రాజ్యసభలో చర్చ జరుగుతుంది.

కార్మికుల కోర్కెలు, సంప్రదింపుల 'తుది ఫలితం'' వివరిస్తూ శ్రీ మిశ్రా ప్రకటన చేశారు. సంప్రదింపుల ద్వారా పరిష్కారం సాధించాలని తాము గట్టిగా కోరుతున్నామని ఆయన పునరుద్ఘాటించారు.

శాంతికోసం గాక సమ్మె కోసం శ్రీ ఫెర్నాండెస్ కృషి చేస్తున్నారని అధికారికమైన సమాచారం అందిందని శ్రీ మిశ్రా అన్నారు. శ్రీ ఫెర్నాండెస్ కార్మికులను హింసకు ప్రేరేపిస్తున్నారని రైల్వే ఆస్తులను తగులబెట్టడం గురించి మాట్లాడారన్న ఆరోపణను ఋజువు పర్చడానికి ఆయన ప్రతిపక్షసభ్యుల నిరసనల మధ్య వార్తలు చదివి వినిపించారు.

ఆర్థిక వ్యవస్థనంతటినీ కుంటుపరిచి, ప్రజల తిరుగుబాటుకు దారి తీయడానికి ఈ సమ్మె ఉద్దేశించబడిందని శ్రీ ఫెర్నాండెస్ చెప్పినట్లు శ్రీ మిశ్రా ఉదహరించారు.

సంప్రతింపుల్లో ఆమోదించబడిన రైల్వే సిబ్బంది కోర్కెల వల్ల సిబ్బందికి 70నుంచి 80 కోట్ల రూపాయల అదనపు లాభం చేకూరుతుందని అంటే ఒక్క ఏడాదిలో సిబ్బంది వేతనాలు 40 శాతం పెరిగినట్లవుతుందని, మరే పరిశ్రమలోను యిలా జరగలేదని శ్రీ మిశ్రా వివరించారు.

బోనస్ చెల్లింపు విషయంలో బోనస్ సమీక్షా సంఘం సిఫార్సులు వచ్చేవరకు సిబ్బంది ఆగవలసివుందని శ్రీ మిశ్రా పునరుద్ఘాటించారు.

పోలీసు కస్టడీలో సిబ్బంది నాయకుడు శ్రీ మార్గి వృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ పరిహారం చెల్లింపు విషయంలో సాధ్యమైనదంతా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో 63 మంది రైల్వే కార్మిక నాయకుల అరెస్టు

"ప్రత్యేక విలేఖరి"

హైదరాబాద్, మే 2: రాష్ట్రంలో నేటి తెల్లవారు జామున 63 మంది రైల్వే కార్మిక నాయకులను ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టుచేశారు. వీరిలో దక్షిణ మధ్య రైల్వే హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన వారు 16 మంది.

సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, కర్నూలు, నెల్లూరు మొదలైన వివిధ ప్రాంతాలలో ఈ అరెస్టులు జరిగాయి.

ఈ నెల 8 నుంచి రైల్వే ఉద్యోగులు తలపెట్టిన సమ్మె దృష్ట్యా రాష్ట్ర పోలీసులు వివిధ ప్రదేశాలలో భద్రతా చర్యలను తీసుకున్నారు. ఎలాంటి అనాహతియు పరిస్థితినయినా ఎదుర్కొనడానికి అప్రమత్తతతో వుండవలసిందని హోంగార్డ్‌లకు, రిజర్వు పోలీసులను సి. ఆర్. పి. ని స్థానిక పోలీసులను హెచ్చరించారు.

రాష్ట్రాలతో సంప్రదించకుండా యు. జి. సి. నిర్ణయాలు

— విద్యామంత్రి తీవ్ర విమర్శ

("స్వకీయ విలేఖరి")

తిరుపతి, మే 3: విశ్వవిద్యాలయ, అనుబంధ కళాశాలల అధ్యాపకుల వేతనాల పై రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించకుండాను రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను పరిగణలోనికి తీసుకోకుండాను విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘం నిర్ణయాలను తీసుకున్నదని, వారు తీసుకున్న ఈ నిర్ణయాలను రాష్ట్రప్రభుత్వం ఎలా అమలు చేయగలదని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు 30 న ఇక్కడ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సిబ్బంది క్వార్టర్స్‌కు శంకుస్థాపన చేస్తూ చెప్పారు.

అయితే రాష్ట్రాలకు యిచ్చే సహాయం శాశ్వతమయ్యే పక్షంలో కొంత అర్థం ఉండగలదనీ, అలా కాని పక్షంలో ఐదేళ్ళ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు తమ వనరుల నుంచి ఈ భారాన్ని పూర్తిగా వీలా మోయగలరనీ ఆయన ప్రశ్నించారు. పైగా, ఇది అక్కడితో ఆగదనీ, దీని ప్రభావం తక్కిన వారిపై ఉంటుందనీ, జూనియర్ కాలేజీలు, సెకండరీ పాఠశాలలు ఎలిమెంటరీ కళాశాలల ఉపాధ్యాయులు ఆందోళన ప్రారంభించగలరనీ దీనికి కారణం ఇతర వర్గాలను విస్మరించి ఒకవర్గానికి మాత్రం ప్రయోజనాన్ని పరిమితం చేయలేమనీ అంతే కాకుండా దీని ప్రభావం ఇతర ఉద్యోగులపైనకూడా ఉండగలదన్నారు. పరిస్థితులు మెరుగు కావడం అన్నది వేలాది రూపాయల వేతనాలు పొందే వారి నుంచి కాక, తక్కువ స్థాయి ఉద్యోగులనుంచి ప్రారంభం కావాలన్నారు. అదేశ పరిస్థితులను, జీవన వ్యయాన్ని బట్టి జీవన కనీస వేతనం, గరిష్ట వేతనాలు నిర్ణయించడానికి తాము సుముఖులమంటూ, పనిభారం పని స్వభావాలను బట్టి స్కేల్స్ ఉండాలని, లేకపోతే న్యాయం జరుగదనీ మంత్రి అన్నారు. ఇతరులను దృష్టిలో పెట్టుకోకుండాను సంప్రదించకుండాను ఏక పక్ష నిర్ణయం తీసుకోడాన్ని మంత్రి గర్హించారు.

విద్యుత్ సిబ్బందికి 8 33 శాతం బోనస్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 3: ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులకు 1973—74 సంవత్సరానికిగాను 8.33 శాతం ఎక్స్‌గ్రేషియా (బోనస్)గా చెల్లించాలని బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది.

50 వేలమందికి పైగా గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు దీనివల్ల ప్రయోజనం పొందుతారు. బోర్డుకు ఈ చెల్లింపువల్ల 114 లక్షల రూపాయలు అదనపు భారమవుతుంది.

డాకా, మే 3: అయూబ్ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా పని చేసిన ఖాన్ అబ్దుల్‌సబూర్‌ను, మరో ఇద్దరు నిషిద్ధ పార్టీల నాయకులను నిన్న ఉదయం అరెస్టు చేశారు.

లక్నో, మే 3: ఉత్తరరైల్వే సిబ్బంది సంఘం సభ్యులు నేటి ఉదయం ఆరు గంటల నుంచి నిరవధిక సమ్మె ప్రారంభిస్తారని సంఘంకార్యదర్శి శ్రీ బాజిపాయ్‌తెలిపారు.

ఢిల్లీ ఆంధ్ర సంఘంచే రావి కొండలరావు నాటిక ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 3: ఢిల్లీ ఆంధ్ర సంఘం ఆధ్వర్యాన ప్రముఖసినీ పోస్యనటుడు రచయిత శ్రీ రావికొండలరావు విరచితమైన ప్రొఫెసర్ పరబ్రహ్మం హాస్య నాటిక నిన్న రాత్రి మాన్‌లంకర్ హాల్లో ప్రదర్శితమయినది. నాటకం ఆద్యంతం రసవంతంగా సాగి ప్రేక్షకుల మన్ననలను పొందింది.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సతీమణి శ్రీమతి సరస్వతిబాయ్‌గిరి, ప్రొఫెసర్ పరబ్రహ్మం పాత్రను అద్భుతంగా పోషించినందుకు శ్రీ రావికొండలరావును అభినందించారు. ప్రొఫెసర్ భార్యగా శ్రీమతి రాధా కుమారి కూడా చక్కని నటనను ప్రదర్శించిందని ఆమె అన్నారు.

ఢిల్లీ ఆంధ్ర సంఘం అధ్యక్షుడు, కేంద్ర గృహనిర్మాణ, పనుల మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శి శ్రీ పి. ప్రభాకరరావు రెండు సంవత్సరాలపాటు దక్షారాజ్యసమితి సంస్థ అయిన ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల సంఘం (ఇ సి ఏ ఎఫ్ ఇ) లో, గృహనిర్మాణాల సలహా దారుగానిచేయటానికి బ్యాంకాక్ వెడుతున్న సందర్భంలో స్థానిక సౌత్‌ఎవెన్యూ లోని పార్లమెంటు సభ్యుల క్లబ్‌లో ఆంధ్ర సంఘం వారుఆయనను సన్మానించారు. తమకు జరిగిన సన్మానానికి ఉపరితిలిచి సమాధానంచెప్పినతరువాత ఢిల్లీ ఆంధ్ర సంఘం భవన నిర్మాణానికి, రామకృష్ణాపురంలో వెయ్యిచదురపుగజముల స్థలాన్ని కేంద్ర ప్రభుత్వంకేటాయించిందని శ్రీ ప్రభాకరరావు వెల్లడించారు. ఆంధ్ర సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు.

'ఆత్మానందం'

ఏనెల యిరవైఆరున కొత్తదనం వున్న ఒక సంచలనాత్మక చిత్రం విడుదలౌంది. ఆ చిత్రంలో పేరుమోసిన హీరోలుగాని, హీరోయిన్లు గాని లేరు. ఒక కన్నడనటి, ఒక తమిళనటి, ఒక కొంకణినటి ఆ చిత్రంలో నటించారు. వేర్వేరు భాషలనుగొన్న ఆ ముగ్గురు వేర్వేరు దృక్పథాలతో జీవితాన్ని దర్శించారు. ఈ కుళ్ళుపట్టిన సమాజంలో ఎందరో అబలలు భాగ్యవంతులునిలువనీడలేక, న్యాయందొరకక నానా అవస్థలు పడుతున్న వచ్చి నిజాన్ని ముగ్గురమ్మాయిలు చీల్చి, చెండాడి న్యాయాన్ని, నిజాన్ని, ధర్మాన్ని రక్షించడానికి ప్రయత్నించి ప్రజామద్దతును సంపాదించి, పోలీసులు, కోర్టులు చెయ్యలేని పనులను చేసి సెహభాష్ అనిపించుకున్న పుదంతాన్ని తన ట్రీట్‌మెంటులో, చిత్రీకరణలో వందించిన ప్రత్యేక ఆత్మప్రతిభను మహిళాలోకం ప్రశంసించింది. యువతరం ఆ చిత్రాన్ని సహర్షం చేసింది.

హీరోలులేని చిత్రానికి మొదటి రెండు రోజులు హౌస్‌ఫుల్ గావడం ఆశ్చర్యకరమే? ప్రేక్షకులు హీరోలకన్నా కథలనే ఎక్కువగా ప్రేమిస్తారన్న నిజం ఋజువైంది. దర్శకుడు ప్రత్యగాత్మకు జరిగిన ఆనందం వర్ణనాతీతం. మహిళాలోకానికి, విద్యార్థి బృందానికి ఆయన పత్రికాముఖంగా అభినందనలు తెలుపుతున్నారు.

చిత్రసమీక్ష:

అల్లూరి సీతారామరాజు

మన్యపు ప్రజలను ఒకతాటిపై, ఒక మాటపై నడిపించి ఆంగ్లేయులపై విప్లవశంఖం పూరించిన అమరవీరుడు అల్లూరి సీతారామరాజు. అలాంటి మహామహుని వీరగాథను పద్మాలయా వారు సినిమాస్కోప్‌లో రంగులలో చలన చిత్రంగా రూపొందించి తెలుగు చలనచిత్ర చరిత్రలో నూతనాధ్యాయాన్ని సృష్టించారని చెప్పడం అతిశయోక్తి కాబోదు. సీతారామరాజు వేషధారులు ఏలాంటివో, ఆకారం ఏలాంటిదో ఈ తరంవారికి తెలియదు. ఈ చిత్రంలో సీతారామరాజు పాత్ర ధరించిన హీరో కృష్ణ సీతారామరాజు అంటే మమ్మల్నిలా యిలాగే వుంటాడనిపించే విధంగా నటించి ప్రేక్షకులలో సెహభాష్ అనిపించు కున్నాడు. "పీకురీ" జరిగిన ప్రాంతంలోనే చిత్రాన్ని తీయడంవల్ల ఎంతో సహజవాతావరణం మనకు కన్పిస్తుంది. ఇమిడి మాటలు మనలను పులకింపజేస్తాయి. రూథర్‌ఫర్డ్‌గా జగ్గయ్య ఆ పాత్రకు జీవం పోశారు.

గుమ్మడి, రాజనాల, చంద్రమోహన్, అల్లురామలింగయ్య కాంతారావు, పేకేటి, బాలయ్య, రాజబాబు, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, కె. వి. చలం, మంజుల, విజయనిర్మల వండరీబాలు, ఒయంతి, మొదలగువారు సమర్థవంతంగా నటించారు. ఆదినారాయణరావు సంగీత దర్శకత్వాన్ని, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రహణ దర్శకత్వాన్ని, వి.రామచంద్రరావు దర్శకత్వాన్ని నెరపిన "అల్లూరి సీతారామరాజు" చిత్రం యావదాంధ్రులుతప్పని సరిగా చూడదగినది. ఇది తారకరామా విజయం.

వెంకట్రావు

దినఫలం

4 5 1974 శనివారం

శక సం. 1896 వైశాఖ ఏళానం 14

★ మేషం: వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

★ వృషభం: మునుముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. విలాస వస్తువులు కొంటారు.

★ మిథునం : సామాన్యమైన పనులకు కూడా ఎంతో కృషిచేయవలసివస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

★ కర్కాటకం : అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం అభిస్తుంది.

★ సింహం : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణసంగల పరిచయాలు ఏర్పడతాయి.

★ కన్య : వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. అలంకార వస్తువులు కొంటారు.

★ తుల: చేబిత్తిన అవసరాలు కూడా జరిపివేయగలరు. సహనముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

★ వృశ్చికం : వ్యాపారంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

★ ధనుస్సు : ప్రయోజనంగల సంభాషణలు జరుపగలరు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

★ మకరం : మీ కార్యక్రమాలు బాగుంటాయి. విదేశ కాంట్రాక్టుల్లో పాల్గొంటారు. నిర్బంధులకు సహాయం చేస్తారు.

★ కుంభం : మీరు శ్రమపడినా, ఫలితం దక్కదు. ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాల్లో జాగ్రత్తగా నుండగలరు.

★ మీనం : వాహనాలలో కలిసివచ్చే వ్యాపారాలు లాభిస్తాయి. అనవసర డబ్బు అయితుంది.

—మహేష్

రాష్ట్ర అమ్మకం పన్ను చట్టం సక్రమమే: సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మే 3: ఒకే వస్తువును వివిధ దశలలో వాణిజ్యవిషయకమైన వివిధ వస్తువులుగా పరిగణించి, అమ్మకంపన్నును విధించవచ్చునని సుప్రీంకోర్టు నిన్న తీర్పు ఇచ్చింది. 1971 ఆంధ్రప్రదేశ్ సీధరణ అమ్మకాల సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని కొబ్బరి వ్యాపారస్థులు పలువురు దాఖలుచేసిన దరఖాస్తులను రాజ్యాంగ విషయాలను పరిశీలించే ధర్మాసనం కొట్టివేసింది. కొబ్బరి బొండాములను మినహాయిస్తూ కొబ్బరికాయలపైన, కురిడీపైన అమ్మకం పన్నును విధించడానికి వీలు కల్పించే ఈ చట్టం సక్రమమైనదేనని కేంద్ర అమ్మకం పన్నుచట్టానికి విరుద్ధం కాదనీ కోర్టు తీర్పు ఇచ్చింది.

సమ్మె నివారణ అవకాశాల క్షీణత

న్యూఢిల్లీ, మే 3: శ్రీ జార్జిఫెర్నాండెజ్ మొదలయినరైల్వే కార్మికనాయకులఅరెస్టులో ప్రారంభమై నిన్న వందభవించిన పరిణామాలు పరంపరదృష్ట్యా రైల్వేసిబ్బందిసమ్మెనివారించబడే అవకాశాలు బాగా క్షీణించి పోయాయి.

దేశంలోని వివిధ ప్రాంతాలలో నిన్న మొత్తం 350మంది రైల్వే సిబ్బంది నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

అరెస్టుల కారణం

న్యూఢిల్లీ, మే 3: అత్యవసర రవాణా సర్వీసులు నడిచేట్లు చూడడానికి శాంతి భద్రతల పరిస్థితి తీవ్రతరం కాకుండాచూడడానికి శ్రీ ఫెర్నాండెజ్ ప్రభుత్వం అరెస్టు జరిగిందని యిక్కడ అధికారికంగా విషయాలు చెప్పగలవారు పేర్కొన్నారు.

విచక్షణా రహితంగా అరెస్టులు, నిర్బంధాలకు ఉత్తర్వు లివ్వడం అధికారుల ఉద్దేశ్యం కాదని వారు అన్నారు.

రాష్ట్ర లారీ డ్రైవర్ల సహకార సంఘాలు

గుంటూరు, ఏప్రిల్ 3: ఆంధ్రప్రదేశ్‌లోని లారీ డ్రైవర్ల కో—ఆపరేటివ్ సొసైటీల సమావేశం గుంటూరులో శ్రీ కె. రాఘవరావు అధ్యక్షతన ఈ మధ్య జరిగింది. సొసైటీల సమస్యలు పరిష్కరించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ లారీ డ్రైవర్ల కో—ఆపరేటివ్ సొసైటీల సమాఖ్య" ఏర్పాటు చేసుకున్నారు. సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ కె. రాఘవరావు, ఉపాధ్యక్షుడుగ శ్రీ బి. కృష్ణమూర్తి, కార్యదర్శిగా శ్రీ షేక్ హుస్సేన్ కోశాధికారిగా శ్రీ కొల్లా చంచయ్య ఎన్నికయ్యారు. సంఘం ఆఫీసు గుంటూరులో ఉంటుంది.

లారీ డ్రైవర్లు కో—ఆపరేటివ్ సొసైటీలకు ధన సహాయంచేసి, డ్రైవర్లకు లారీలు ఇచ్చి, సహాయపడుతున్న, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము వారిని సహకారశాఖ, అధికారులకు కృతజ్ఞతలు తెల్పుతూ తీర్మానించారు. ప్రభుత్వంవారు లారీ బిడ్డులో 10శాతంధన సహాయము చెయుచుండగా స్కీము ప్రకారము బ్యాంకువారు 85శాతం అప్పుమంజూరుచేయుట లేదు. దీనితో సొసైటీలన్నియు తీవ్ర నష్టములకులుగుచున్నవి. వీకర్ సెక్షన్స్‌పై బ్యాంకులు ఆంక్షలు రద్దుచేసి అప్పులు మంజూరు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములవారికి, రిజర్వుబ్యాంకువారిని కోరుచూ తీర్మానించారు.

ప్రతి సొసైటీకి సంవత్సరమునకు 15 లారీలకు తక్కువ కాకుండా ధన సహాయము చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల వారిని కోరారు.

గుంటూరు సొసైటీ అధ్యక్షులు షేక్ హుస్సేన్ వందన సమర్పణ చేశారు.

అర్చకుల నిరశనవ్రతం

గుంటూరు, మే 3: రాష్ట్రాగమార్చక పండిట్ కాంగ్రెస్ ఆధ్వర్యాన గుంటూరు తాలూకా ఆఫీసు ఎదుట వేయబడిన శిబిరములో రాష్ట్ర సంఘము యిచ్చిన పిలుపు ననుసరించి చతురాగమార్చక పండితులు ఏప్రియల్ 25న నిరశన దీక్షను జరిపారు.

అర్చకుల క్షేమ్య సమస్యలను సత్వరమే ప్రభుత్వము పరిశీలించాలని కోరుతూ ప్రత్యేకముగా అర్చకులు తమ ఉద్యమాన్ని ప్రారంభించారు.

శాసన సభ్యులు శ్రీ నిత్యంకరరావువెంకటరత్నం నిరశన దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. రాష్ట్ర శ్రీ సంచార్లాగమ పరిషద్యక్షులు శ్రీమాన్ డి. యల్. నరసింహాచార్యులు, రాష్ట్రఆదిశైవసంఘం తరపున శ్రీ అల్లపరపు రామేశ్వరశాస్త్రి, రాష్ట్ర వైష్ణవ వైదికార్చక సంఘం తరపున శ్రీ బంధ్యాలభవానిశంకరశాస్త్రి, వైశ్యసంఘం తరపున శ్రీ దేవి వెంకటేశ్వరాచార్యులు, రాష్ట్ర గమార్చక సంఘపు కాంగ్రెసు తరపున శ్రీ యస్. కె. అచార్య అయితాచార్యులుకు సంబంధించిన కార్యకర్తలు నిరశన దీక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు. నిరశన దీక్షా కమిటీ కన్వీనరు శ్రీ డి. కె. రామానుజాచార్యులు ప్రతినిధులు స్వాగతము పలికారు.

సాయంత్రము జరిగిన బహిరంగ సభకు శ్రీ ఎ. కె. శాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. కె. ఆచార్య సభికులకు స్వాగతము పలికి అమరాలాగ్రమునా ఆగమార్చక సమస్యలను విపులీకరించి రాష్ట్రప్రభుత్వ సహకారాన్ని అభ్యర్థించారు. స్థానిక శాసన సభ్యులు శ్రీ నిత్యంకరరావు వెంకటరత్నం సభను ప్రారంభిస్తూ పవిత్రమైన ఆగమ విద్యలను అభ్యసించిన అర్చకులపట్ల దేవాలయ ఎగ్జిక్యూటివ్ అధికారులు ప్రదర్శిస్తున్న నిరంకుశ ధోరణులను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రదేవాదాయశాఖను వెంటనే కట్టాళన చేయాలనికోరారు. అర్చకులకు సరియైన వెలయములను రూపొందించాలని లగుమ నిర్యాలను గౌరవించి కథాంశాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర అదిశైవసంఘ నాయకులు శ్రీ రుద్రపాక సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ పండితాగమ పరిషత్ అధ్యక్షులు శ్రీ డి. యల్. యస్. ఆచార్యులు ప్రభృతులు ప్రసంగించారు.

న్యూఢిల్లీ, మే 3: అర్థిక పరిస్థితినిమెరుగు పరచుకోడానికి కృషి చేసు హక్కు కార్మికవర్గానికి ఉన్నదనీ, అయితే వారి ఉద్యమం, సాధ్యవాద వ్యవస్థ ఏర్పాటును జరుపుతున్న పోరాటంలో భాగం కావాలని కేంద్ర కార్మికమంత్రి శ్రీ రఘునాథరెడ్డి నిన్న హెచ్చరిక చేశారు.

మాడూరిసమస్య

కప్పరాళ్ల తిప్పబావి

(10రూ. లుబహుమతిపొందినలేఖ)

మాటూరి జనాభా వెయ్యి ఉంటుంది. ఒకటే ఒక బావి, అదీ ఉప్పునీటిది.

పిట్ల సుధాకరరావు, కప్పరాళ్లతిప్ప పోస్టు, పరూపా బిట్రగుంట, కావలి తాలూకా, నెల్లూర

ప్రతి టున

యినుపశోళ్ళ తాతారావు, పెదపాప, చెల్లారావులకు:— మీరు వూరు వదలి వెళ్ళినప్పుడు పరలక్ష్మి బెంగతో వూరు నుండి వెళ్ళిపోయారు. నీభార్య పిల్లలు నిస్సహాయస్థితిలో గండేపల్లి వచ్చిరి. మీరు వెంటనే రావలెను.
ఇట్లు, బొల్లిన వీరమ్మ, గండేపల్లి.

దక్షిణ మధ్య రైల్వే
నోటీసు

ఈ క్రింది తెలియు పర్చిన సివిల్ ఇంజినీరింగ్ పనుల కాంట్రాక్టు వర్గములకు ఈ డివిజనులో గుర్తింపబడిన జాబితాలో తమ పేర్లు నమోదు చేయించుకొనుటకై కాంట్రాక్టులనుండి దరఖాస్తులను ఈ క్రింది సంతకపు దారుడు కోరుతున్నారు.

1. ఒక లక్ష రూపాయల వరకు.
2. ఒక లక్ష రూపాయలుమించి రు. 5లక్షల వరకు

పై వర్గములకు గుర్తింపబడి కంట్రాక్టర్లు ప్రస్తుతానికి వేర్వేరుగా ధరావతిని చెల్లించుటకుగాని లేక ఈ క్రింది విధంగా శాశ్వత డిపాజిట్ చేయుటకుగాని వీలు కలిగించబడినది.

కాంట్రాక్టు	ధరావత్తు
1 రు. 1వలక్షవరకు	రు. 5000 —
2. రు. 1లక్షకుమించి రు.5 లక్షలువరకు	రు. 10000 —

గుర్తింపబడిన జాబితాలో పేర్లు నమోదు చేయించుకొనదలచిన కంట్రాక్టర్లు, తమ ఆర్థిక స్థోమతును తెలిపే వివరములను, (బ్యాంకు సర్టిఫికేటు రూపములోనూ మరియు రెవిన్యూ అధికారుల నుండి స్థిరాస్తుల విక్రయమై సర్టిఫికేటు) కంట్రాక్టరుగా పూర్వానుభవమును, ఇటీవల జరీ చేసిన ఆదాయపన్ను చెల్లింపు సర్టిఫికేటును జతపర్చి దరఖాస్తులు పంపవలెను. పూర్వానుభవమును గూర్చి యోగ్యతా పత్రములను ఒరిజినల్ సర్టిఫికేట్లుకూడా దాఖలు పర్చవలెను.

దరఖాస్తులు వుంచిన కవరును పూర్తిగా అతికించి వాటిపై "గుర్తింపబడి, కాంట్రాక్టర్ల జాబితాలో పేరునమోదు కొరకు దరఖాస్తు" అని వ్రాసి ఈ క్రింది సంతకపు వారుసికి 25—5—1974 తేదిము.3 గంటల లోగా అందునట్లు పంపవలెను.

డివిజనల్ సూపరింటెండెంటు,
హుబ్లి.

కావలెను

యూ.గో.జిల్లాలోని ప్రముఖ ప్రెస్‌లో ఇంగ్లీషు—తెలుగు ప్రూఫులు (Proffs) దిద్దుటకు అధమము మూడు సంవత్సరములు ప్రింటింగ్ ప్రెస్‌లో మంచి అనుభవము గలిగి మేనేజిమెంటు కూడా తెలిసిన గుమాస్తా కావలెను.
బాక్సు నెం : 1433
C/o ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నోటిఫికేషన్

విశాఖపట్నం, కింగ్‌జార్జి హాస్పిటల్ నందు గల డాక్టరుకూపు అసిస్టెంటు కోర్సులో శిక్షణ పొందగోరు అభ్యర్థుల నుండి తేదీ 10—5—74 సా. 5 గంటల వరకు దరఖాస్తులను కోరబడుచున్నవి.

తేదీ 1—6—74 నుండి ప్రారంభించు ఒడి, సాన్—స్టయిఫండరీ విధానముపై యీ కోర్సు ఆరు (6) నెలల కాలపరిమితి గలదిగా వుండగలదు.

ఎస్.ఎస్.ఎల్.సి., మెట్రిక్యులేషన్ లేక ఇందుకు సమానమైన కోర్సునందు ఉత్తీర్ణులైన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులు. ఈ కోర్సునందు చేరగోరు అభ్యర్థులు తేదీ 1—6—74 నాటికి 18 యేండ్లకు తక్కువగాను లేక 25 యేండ్లకు మించినగాని యుండరాదు. ఈ కోర్సునకు సంబంధించిన ప్రిస్‌క్రిప్షన్ మరియు నిర్ణీత దరఖాస్తు ఫారము పొందగోరువారు, వారిని నివాసపరిచేటందుకు, కింగ్‌జార్జి హాస్పిటల్, విశాఖపట్నం వారినుండి వ్రాతమూలకమైన అభ్యర్థనపై పొందవలెను. సదర అభ్యర్థు నమ్మకపత్రములు (1) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు చెల్లించబడునట్లు "XIII సెడిక్స్ జె. మిసలేనియస్ రిసీట్" అను శీర్షికతో యే ట్రెజరీలో గాని లేక సబ్ ట్రెజరీలోగాని 0.50 పైసలు (యాభై పైసలు మాత్రం) చెల్లించి పొందిన రశీదు చలానా మరియు (2) తగినంత స్టాంపు వేసినటి మరియు స్వంత లఘ్రదస్తుగల కవరు జతపర్చి పంపవలెను. లోపము లేక మనియార్డర్ అంగీకరింపబడదు.

అందుకు సంబంధించిన ఉత్తరి ప్రత్యుత్తరములు సూపరింటెండెంటు, కింగ్‌జార్జి హాస్పిటల్, విశాఖపట్నం వారి అధికార పూర్వాక్షరములతో గాని సూపరింటెండెంటు వారి స్వంత పేరునకు మాత్రము పంపకూడదు.

గడువుతేదీ దాటిన తరువాత దాఖలైన దరఖాస్తులు నిరాకరింపబడును.

సూపరింటెండెంటు,
కింగ్ జార్జి హాస్పిటల్,
విశాఖపట్నం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నోటిఫికేషన్

Re. No. 22529,E4B/69 Dt. 2-4-1974

నారికేల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు నందలి "పిశిమోతిరపిస్టు" ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగములకు నిర్ణయింపబడిన అర్హతల వివరములు :

1. ఉద్యోగము పేరు : పిశిమోతిరపిస్టు.
2. ఖాళీల సంఖ్య : మూడు.
3. అర్హతలు : (ఎ) బి.ఎస్సి. యందు ఉత్తీర్ణత. (బి) మద్రాసు, నాగపూరు, బొంబాయి, లేక ఢిల్లీ యందలి గుర్తింపబడిన ట్రెయినింగ్ సెంటర్ నుండి ఫిజియోథెరపీ ట్రెయినింగందు ఉత్తీర్ణత.
4. వయస్సు : 30 యేండ్లు నిండియుండరాదు.
5. జీతము స్కేలు : రు. 200 — 400.

ఈ కోర్సునకు దరఖాస్తులు యీ ఆఫీసునకు తేది15—5—1974 సా. 5 గంటలకు లేదా అంతకు ముందుగా "డాక్టర్ కే. రంగనాథరావు, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ (పి.హ.), ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, సుల్తాన్ బజార్, హైదరాబాదు" వారికి చేరునట్లుగా పంపవలెను.

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్.

భారత ప్రభుత్వము
డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్
6వ ఫ్లోర్, శాస్త్రి భవన్, 35, పాడోస్ రోడ్, మద్రాస్—6.

టెండరు నోటీసు
No. CED/CNE/23, 24 of 74-75 Dt. 25—4—74

(హరికోట రేంజ్, (హరికోట (వయా నాయుడుపేట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్)నందు ఈ క్రింది పనులు చేయుటకు సదరు పనులకు సమానమైన పట్టణము మరియు నరిమానాముగలట్టి పనులు చేయుటలో అనుభవముగల కంట్రాక్టర్ నుండి ఇండియా ప్రెసిడెంటు తరపున సీలువేసిన టెండర్లు దాఖలుచేయ కోరబడుచున్నవి.

వరుస నెం.	వివరము	సుమారు విలువ	ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము	దాఖలుచేయ అర్హత
		రు.	రు.	రు.
1.	హరికోటందు ఆఫీసుభవనము (3 నెంబర్లు) యొక్కటి చేయుటకు హాంగర్ నిర్మించుట — సివిల్ ఇంజనీరింగు మరియు ఇంటర్నల్ సి.పి.డబ్. పనులు.	1,26,000	3,150	10+ ఎస్. టి.
2.	హరికోటందు ఆఫీసుభవనము (3 నెంబర్లు) యొక్కటి చేయుటకు హాంగర్ నిర్మించుట— పాల్స్ సీలింగ్ పనులు.	58,500	1,463	5+ ఎస్. టి.

మనిక : టెండర్లు, వారి ఇష్టమునుసరించి సివిల్ లేక పి.హెచ్ పనులకుగాని లేక సివిల్ లేక పి.హెచ్ పనులకు టెండరు కోట్ చేయుటకు స్వేచ్ఛ పొందియున్నారు పైన తెలిపిన 1 వ అంశమునందలి పనులను ఒక్కొక్క భాగమును వేరు వేరు టెండర్లకు గాని లేదా అన్ని భాగములు ఒకే టెండరరుకును జారీ చేయుటకు డిపార్టుమెంటువారు అధికారము రిజర్వు చేసికొనియున్నారు.

సరఫరాలు మరియు టెండరు దాఖలుమొత్తము ఈ క్రింది సంతకముదారు, ఆఫీసు నుండి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్ హరికోట నెలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్‌నందు కూడా పని దినములలో నిశాదైన ఉ. 10 గం.ల నుండి సా. 4 గంటల వరకు తేది 2—5—74 నుండి 23—5—74 వరకు పైన తెలుపబడిన నిర్ణీత ఖరీదు చెల్లించి పొందవచ్చును. టెండరు పెట్టదలచిన వారు పై తరహా మరియు పరిమాణముగల పనులుచేయుటకు తగిన సాంకేతిక మరియు అర్థనైపుణ్యత గలిగివుండునట్లు బుజువు టెండరుదాఖలుమొత్తము కై పంపుదరఖాస్తునకు జతపరచవలెను.

ఈ టెండర్లను కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు సివిల్ ఇంజినీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్ 6వ ఫ్లోరు, శాస్త్రి భవన్ 35, పాడోస్ రోడ్, మద్రాసు—600006 వారికి తేది 24—5—1974 మధ్యాహ్నము 2—30 గంటల వరకు అందుకొనబడి, అదేదినం వారి ఆఫీసులో సాయంత్రము 3—00 గంటలకు హాజరై యున్న టెండరర్లు లేక వారి గాడలవారి సమక్షమున యెదుట తెరువబడును.

టెండర్లలో కూడా దాఖలు చేయవలసిన ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము, టెండరు దాఖలుమొత్తంలో తెలుపబడిన విధముగా చెల్లించవలెను. ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము అనుభవమందు పంపబడు టెండరు నిరాకరింపబడును.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు.

సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్
భారత ప్రభుత్వ యూజమాన్య సంస్థ)
తీరుగా టెండర్లు పిలువబడు నోటీసు

హైదరాబాద్ సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ (భారత ప్రభుత్వ యూజమాన్య సంస్థ) యందుగల కోల్డు స్టోరేజి లోని పొటాటో కోల్డు స్టోరేజి, మరియు ద్రాక్ష స్టోరేజియూనిట్ యొక్క కండెన్సర్ కాయిల్సు తీసివేసి కొత్తవి వేయుటకుగాను, పీలువేసిన టెండరు కోరబడుచున్నవి. సదరు పీల్చు టెండర్లుమీద "కండెన్సర్ కాయిల్స్ పాత వి తొలగించి క్రొత్తవి వేయుటకు" అని వ్రాసియుండవలెను. ఈ పనికి సంబంధించిన టెండరు ఎడ్యూక్షను తేదీ 18—5—1974 సా. 4 గంటల వరకు యీ క్రింది సంతకదారుని ఆఫీసు నుండియు, లేక సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, సెంట్రల్ వేర్‌హౌసింగ్, గాంధి భవన్ వెనుక, వాకర్స్, హైదరాబాద్—500001 వారి నుండి గాని సెట్టు ఒకటికి తిరుగు బదారి రు. 5/— చెల్లించి పొందవచ్చును. ఎర్నెస్టు సొమ్ము క్రింద రు. 700 — లొప్పించు లేక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ శుద్రాన వారికి చెందునటు డ్రాఫ్ రూపంగా గాని, వారి ఆఫీసునకు తేది 20—5—74 సంతకముదారు ఆఫీసునకు సా. 3 గంటల లోగా చేరునట్లు పంపవలెను. ఈ టెండర్లు అదే దినమున సా. 3—30 గంటలకు ఆ సమయమున నందు హాజరు కావలసిన టెండరర మొదట తెరువబడును.

టెండర్లు తెరువబడిన తేదీ లగాయతు 60 దినముల కాలపరిమితి వరకు యీ టెండరు అంగీకార యోగ్యముగా అట్టిపెట్టి యుండవలెను.

టెండరు ఆమోదింపబడిన తేదీ లగాయతు ఒక నెలలోగా యీ పని పూర్తి చేయవలెను. టెండరర్లు తమ రేట్లు తెలియజేయుటకుముందుగా హైదరాబాద్ నాంపల్లి, కోల్డుస్టోరేజి వద్దగల కండెన్సర్లను తనిఖి చేసికొన గోరదమైనది.

ఏ కారణములను తెలుపకుండా యే టెండరు నైనా నిరాకరించు లేక అంగీకరించు అధికారమును యీ కార్పొరేషన్ రిజర్వు చేసికొనియున్నది.

అసిస్టెంటు ఇంజనీరు యిన్‌ఛార్జి,
సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్,
కన్‌స్ట్రక్షన్ సెల్—II
24, 1వ మెయిన్‌రోడ్,
గాంధినగర్,
అడయార్, మద్రాసు - 20.

విశాఖపట్నంపోర్టుట్రస్టు
టెండరు నోటీసు

"పోర్టు ప్రాంతము నందు (1974—75లో) బి.జి. రైల్వే లైనులు మెయింటెనెన్సుకుగాను మెటల్ బ్యాలస్టింగ్ పని"కి అనుభవగల కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రు. 44,877/—. సదరు టెండరు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారిచే తేది 16—5—74 మ. 3 గం.వరకు అందుకొనబడును. అదే రోజు మ. 3—05 గంటలతరువాత టెండరు కమిటీవారిచే హాజరై యున్నట్టి టెండరర్ల సమక్షమున సదరు టెండరు తెరువబడును.

2. టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు ఆఫీసు పని చేయు ఏ దినమునందైనను రోజుకొకటి టెండరు సెట్టు ఒకటికి రు. 10/— (పదిరూపాయలు) మాత్రం వంతున సైన్టిఫిక్ అడ్వయిజర్ & చీఫ్ అకౌంట్సు ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టుట్రస్టు (రెవిన్యూ ఎస్టేట్ సెక్షన్) వారికి చెల్లించవలెను. సైన్టిఫిక్ అడ్వయిజర్ & చీఫ్ అకౌంట్సు ఆఫీసరు వారినుండి పొందిన క్యాష్ రశీదును టెండరు ఫారములు వగైరా కొరకు సంపు దరఖాస్తులో పాటు జతపరచి చీఫ్ యింజనీరు, విశాఖపట్టణం పోర్టుట్రస్టు వారికి దాఖలు చేయవలెను. దరఖాస్తునందు స్పష్టంగా (1) డబ్బు డిపాజిట్టు చేసియున్న పనిపేరు (2) టెండరు పెట్టదలచిన కంట్రాక్టరు పేరు 3) కంట్రాక్టరు అడ్రసు వ్రాయవలెను.

3. టెండరు ఫారముల ఖరీదును మనియార్డరు ద్వారా పంపువారు తమకు ఏ పని యొక్క టెండరు ఫారములు కావలసినదియు స్పష్టంగా ఎం. ఒ. కూపనులో తెలుపవలెను. అట్లు చేయనిచో టెండరు ఫారములు పంపబడక పోవచ్చును. అందుకై పోర్టుట్రస్టు యిష్టి బాధ్యత వహించదు.

4. టెండర్లు తెరుచుటకు నిర్ణయించిన తేదీనాడు టెండరు పేపర్లు జారీచేయబడవు.

5. టెండరుదార్లు గడచిన మూడుయేండ్ల లోగా ఇటువంటి పనులను రు. 45,000 విలువకు తక్కువకాకుండా చేయుచున్నట్లు తమ యుజువును చూపవలెను. టెండరు ఫారము కొరకు పంపు దరఖాస్తులోపాటు ఇట్టి దాఖలాలు జతపర్చి పంపవలెను. అట్లు జతపరిచి పంపని యెడల టెండరు ఫారములు జారీ చేయబడవు. మరియు పంపబడిన డబ్బు కూడా వాపసు చేయబడదు.

6. పైన వివరించిన నిబంధనలు పున్నప్పటికి ఏ కారణము తెలుపకుండా యే సమయంలోనైనా టెండరుఫారములు జారీచేయక నిల్పుదలచేయు అధికారమును చీఫ్ ఇంజనీరువారు రిజర్వు చేసికొని యున్నారు.

చీఫ్ ఇంజనీరు.

ఎడ్ల బండితో లారీ ఢీ : ఒక వ్యక్తి, 5 ఎడ్లు మృతి

భద్రాచలం, మే 3: ఇక్కడకు 20 కి.మీటర్ల దూరంలో గల జగన్నాథపురం వద్ద మూడు ఎడ్ల బండ్లను లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి, మరణించాడు. అయిదు ఎడ్లు చనిపోయాయి. కలప బండి ఒకటి తునాతునకలు అయింది. ఇద్దరు వ్యక్తులకు ఒక ఎద్దుకు తీవ్ర గాయాలయినాయి. లారీ బండ్లను దాటే సమయంలో వాటిని ఢీకొన్నట్లు తెలుస్తున్నది. పాలవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఢిల్లీలో సైన్యం ఆయుత్తంపై రాజ్యసభలో నిరసన

న్యూఢిల్లీ, మే 3 : ఢిల్లీ బంద్ సందర్భంలో నేడు సైన్యాన్ని ఆయుత్తం చేసినట్లుగా వచ్చిన వార్తలను ఉదహరిస్తూ అందుకు రాజ్యసభలో నేడు శ్రీ భూపేష్ గుప్త, శ్రీ నరేన్ ఘోష్, పి. పి. ఐ., సి. పి. ఎం. నాయకులు తమ తీవ్ర నిరసన తెలియజేశారు.

దీనిపై దేశీయాంగమంత్రి తగు ప్రకటన చేయాలని ఆదేశించాలని శ్రీ ఘోష్ చేసిన సూచనను సభాధ్యక్షులు త్రోసివేసిన వెంటనే ఈ నిరసన ప్రకటన జరిగింది. ఈ బంద్ ప్రశాంతంగా జరగగలదని దాని నిర్వాహకులు ప్రకటించారని శ్రీ గుప్త ఉదహరించారు. అలాంటప్పుడు సైన్యం అవసరమేమిటని ప్రశ్నించారు.

సభాధ్యక్షుని నిర్ణయానికి నిరసనగా శ్రీ ఘోష్ సభనుంచి నిష్క్రమించారు.

రాజమండ్రిలో రైల్వే వాయకుల అరెస్టు

రాజమండ్రి, మే 3: రైల్వే పనివారి వాయకులు అరుగురిని యిక్కడ అరెస్టు చేశారు. సమ్మె జరుపుతారని ముందు జాగ్రత్త చర్యగా ఈ అరెస్టులు జరిగాయి. సంయుక్త సమన్వయ సంఘం కన్వీనర్ ఇ. టి. ఆర్., వై. జి. కె. మూర్తి, ఇ. వెంకట్రావు ఎం. విశ్వనాథం, కె. ఐ. స్టీమన్, కె. వెంకటేశ్వర్లు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

అరెస్టు అయిన నాయకుల విడుదల చేయాలని కోరుతూ పౌర సభలో కతీర్మానించారు. కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ వై. భాస్కరరావు పౌరసభ సందర్భంగా స్వాగతం చెప్పారు. శ్రీ వి. వాసుదేవరావు అధ్యక్షత వహించారు. శ్రీ బి. భాస్కరరావు సమ్మెకు దారితీస్తున్న పరిస్థితుల వివరించారు. (కియుతులు వి. ఎస్. శర్మ, కార్మాల రాములు, డా. ఎం. మల్లి, భాస్కరరావు, కె. సత్యనారాయణ, వై. సూర్యారావు, ఎం. జె. మోజస్, తాడిమేటి కైలాసం (ప్రభృతులు (ప్రసంగించారు. (స్వ.వి)

—:o:—

తెలుగులోనే అర్జీలు సమర్పణ

చీరాల, మే 3 : అలాంతా స్థాయిలో తెలుగు వ్యవహార భాషగా సౌకర్యం చేయాలంటే తహసీల్‌దారుకు యిచ్చే అర్జీలు తెలుగులోనే యివ్వాలని ఆధికార భాష సంఘం అధ్యక్షుడు శ్రీ వానిలాల గోపాలకృష్ణయ్య కోరారు.

(ప్రకాశంజిల్లా (గంథాలయ సంస్థ అధ్యక్షులుగా శ్రీ అడుసుమిల్లి శ్రీనివాసరావు ఎన్నికయిన సందర్భంలో అభినందన సభ జరిగింది.

ఆ సభలో శ్రీ వానిలాల (ప్రసంగించారు. పరిషత్ అధ్యక్షులు (శ్రీ డి. వి. రమణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. (గంథాలయ ఉద్యమానికి (శ్రీ శ్రీనివాసరావు సేవల (ప్రశంసించారు.

(కియుతులు అక్కల కోటయ్య, వి. సీతారామారావు, చీరాల రామారావు, డా. సజ్జా చంద్రయ్యలు (ప్రసంగించారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ శ్రీనివాసరావు ఉపన్యాసం చెప్పారు. (శ్రీ పూలుకూరి (సభాకరగుప్త స్వాగతం పలికారు. (శ్రీ శీలం జగన్నాథం వందన సమర్పణ గావించారు. స్వ.వి.

సముద్ర వనరుల వినియోగం : స్వరన్‌సింగ్ (ప్రకటన

న్యూఢిల్లీ, మే 3 : సముద్రతీరం గల దేశాలు సముద్రంలో 200 మైళ్ళ దూరం వరకు ఆర్థిక (ప్రయోజనాలను వినియోగించుకొనవచ్చునన్న విశాలధృక్పథం అభ్యర్థిస్తున్నట్లు విదేశాంగమంత్రి శ్రీ స్వరన్ సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ అభిప్రాయాన్ని ఆధారం చేసుకుని బొంబాయికి దూరంగా సముద్రంలో చమురు అన్వేషణ (ప్రయత్నాలు జరుగుతున్నవని, అంటే 200 మైళ్ళదూరంవరకు వినియోగించుకునే హక్కుపై ఏకాంతి ఒప్పందంగాని దేని విశాలధృక్పథం మాత్రమే కలదని శ్రీ ఎస్. బి. గోరే అడిగిన (ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

గమనిక

హైదరాబాద్, మే 3 : 3 వ తేదీ ఆంధ్రపత్రిక మొదటి పేజీలో (ప్రచురించిన "పదోన్నతి అవకాశ మున్నట్లు" వార్తలో వాణిజ్య పన్నుల (శాఖలోనికి "వాణిజ్య పన్నులపై సెస్సు" అని పొరపాటున (ప్రచురణ జరిగింది. దానిని "వాణిజ్య పన్నులపై సెస్సు"గా గమనించాలని పాఠకులను కోరుతున్నాము. —సం.

ఢిల్లీలో బంద్ : పారిశ్రామిక వాణిజ్య సంస్థల మూసివేత

న్యూఢిల్లీ, మే 3 : అధిక ధరలకు నిరసనగా నేడు పాలపక్షాల పిలుపును పురస్కరించుకుని దేశంలో పలుచోట్ల బంద్ జరిగింది. కార్మికులు, ఉద్యోగులు కార్యాలయాలకు హాజరుకాలేదు. వాణిజ్య కేంద్రాలను తెరువలేదు. బస్సు సర్వీసులు రద్దయినాయి.

భారత రాజధాని నగరంలో పాలపక్షాల పిలుపును పురస్కరించుకుని బంద్ జరిగినప్పటికీ, మంచినీటి సరఫరా, రవాణా సర్వీసులు, ఆసుపత్రులు, పాలసరఫరా మొదలైన వాటికి ఎలాంటి అంతరాయం ఏర్పడలేదు.

అయితే పరిశ్రమలు బ్యాంకులు, జీవిత బీమా సంస్థ, వాణిజ్య సంస్థలు, హోటళ్లు సినిమా థియేటర్లలో పనిచేసే కార్మికులు యూనియన్లు బంద్ పిలుపును పాటించారు.

న్యూఢిల్లీలోని వాణిజ్య కేంద్రాలన్నీ మూతపడి ఉన్నాయి. ఎలాంటి లావాదేవీలు జరుగలేదు. ట్రాక్టరు, ఆటో రిక్షాలు, మోటారుసైకిలు రిక్షాలు చాలావరకు తిరుగలేదు. ఎల్. ఐ. సి. లోను జాతీయ బ్యాంకులలోను మూడవ తరగతి, నాల్గవ తరగతి ఉద్యోగులు విధి నిర్వహణకు హాజరుకాలేదు. స్టేట్ బ్యాంకులో మాత్రం పని మామూలుగా జరిగింది.

రైల్వేలు సైనా, తంతి తపాలా శాఖసైనా, ఎయిర్‌లైన్స్ సైనా బంద్ ప్రభావంలేదు. పార్లమెంటు ఉభయ సభల సమావేశాలు ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ సమావేశం నేడు జరుగుతున్నాయి. ఒక పాలపక్షం ఈ సమావేశాలను బహిష్కరిస్తోంది.

నగరమంతటా విస్తృతంగా పోలీసు బందోబస్తు జరిగింది.

ఢిల్లీలో గృహాలు : 40 మంది కాంగ్రెస్ ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 3. ఢిల్లీలో పాలకవర్గపక్షపు నుండి, (ప్రభుత్వం వారు చేయాలనుకుంటున్న పథకాలలో పేదలకు కేటాయించిన గృహాలను భూములను చేయవలసిందిగా అధికారులకు 40 మంది కాంగ్రెస్ ఎం. పి. లు మిగిలిన ఒక (ప్రకటనలో (ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వారు పోలోగా వారు ఇచ్చిన చేయకపోయినట్లయితే వారి దగ్గరగల పార్లమెంటు రేటు (ప్రకారం అక్కడ పనులు చేయాలని వారు సూచించారు.

(ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో (ప్రముఖులు చంద్రజిత్‌సింగ్, హరికిషన్ సింగ్, సురేంద్రసింగ్, కృష్ణకాంత్, కపూర్‌నాథ్ కుంజ్రూ, త్యాగరాజన్ దేవారి, విఠల్ రావు, పుట్టాదేవాయ్, శ్రీమతి ఆజీజాఖమాంపుర్వాలు.

రేడియో (ప్రైనింగ్

ఉచిత భోజన వసతులతో కూడిన రేడియో మెకానిక్స్ & other courses (ట్రయినింగ్ యివ్వబడును. Jobs Guarantee. వివరములకు రూ. 3.00 పంపి B.T. & T.T.college(govtregd)guntur4

డిపాజిట్లపై హెచ్చింపబడిన వడ్డీ రేట్లు!
1974 ఏప్రిల్ 1 నుండి (ప్రారంభం

సవరింపబడిన రేట్లు (సాటుకు శాతము)

సేవింగ్సు అకౌంట్లు	5%
91 రోజులు మరియు ఆపైన అయితే 6 నెలల లోపు	5%
ఆరు నెలలు మరియు ఆపైన అయితే తొమ్మిది నెలల లోపు	5½%
తొమ్మిది నెలలు మరియు ఆపైన అయితే ఒక ఏడాది లోపు	6½%
ఒక ఏడాది మరియు ఆపైన అయితే రెండు ఏండ్ల లోపు	6¾%
రెండు ఏండ్లు మరియు ఆపైన అయితే మరియు మూడు ఏండ్ల వరకు మరియు చేరియుండునట్లైతే	7½%
మూడు ఏండ్లకు పైన అయితే మరియు అయిదు ఏండ్ల వరకు మరియు చేరియుండునట్లైతే	7½%
అయిదు ఏండ్లకు పైన	8%

మేము మీ క్షేమము కోరెదము

ఇండియన్ బ్యాంక్
(పూర్తిగా భారత (ప్రభుత్వ సంస్థ)
హెడ్ ఆఫీసు : 17, కాట్జు దేవి రోడ్, మద్రాసు-600001.

ఇండియాలో 442 (బాంచీలు.

ఆంధ్రప్రదేశ్‌లోని (బాంచీలు: (1) ఆదోని (2) ఆలమూరు (3) అనకాపల్లి (4) అనంతపూరు (5) అనపగడ్డ (6) బైరెడ్డిపల్లె (7) భీమవరం (8) (బాహ్మణ కొట్కూరు (9) (బాడిపేట (10) బురకాయలకోట (11) చల్లపల్లి (12) చిలకలూరిపేట (13) చివుకుపట్టణం (14) చింతపల్లి (15) చిత్తూరు (16) దెందులూరు (17) దొడ్డిపట్ల (18) ఏకాంబరకుప్పం (19) ఏలూరు (20) గుజ్జనగుండ్ల (21) గాంధినగర్ (22) గవర్నరుపేట (23) గుడివాడ (24) గుంటూరు (25) హిమాయత్‌నగర్ (26) హైదరాబాద్ (27) కాకినాడ (28) కల్యూరు (29) కార్పొరేషనగరం (30) ఖమ్మం (31) బి. కొత్తకోట (32) కర్నూలు (33) కుర్చలకోట (34) మదనపల్లె (35) మేదరమెట్ల (36) మాడుగుల (37) మహారాణిపేట (38) మచిలీపట్నం (39) మొవ్వ (40) మొఖాసామల్యాంపాడు (41) ములకలచెరువు (42) నారాయణగూడ (43) నరసరావుపేట (44) నెల్లూరు (45) నిడదవోలు (46) నిమ్మనపల్లె (47 ఒంగోలు (48) పాలకొల్లు (49) పలమనేరు (50) పెద్దపాడు (51) పోడూరు (52) పొన్నూరు (53) పోతవరం (54) రాజమండ్రి (55) రేపల్లె (56) సికింద్రాబాద్ (57) తాడేపల్లిగూడెం (58) తంబళ్లపల్లి (59) తెనాలి (60) తణుకు (61) తిరుపతి (62) వాయల్పాడు (63) పీరవాసరం (64) విజయవాడ (65) విశాఖపట్నం (66) విజయనగరం (67) వరంగల్

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1974 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for certain categories of displaced persons from erstwhile East Pakistan, repatriates from Burma and Sri Lanka, and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, Shahjahan Road, New Delhi-110011. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms, indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from erstwhile East Pakistan who migrated on or after 1-1-1964 but before 25-3-1971 and to repatriates from Burma and Sri Lanka who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) is 3rd June, 1974 (17th June, 1974 for applicants from abroad and for those in Andaman & Nicobar Islands and Lakshadweep). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 15 and 25 permanent but appointment on temporary basis. Post at S. No. 21 temporary but likely to continue on long term basis. Posts at S. Nos. 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 16, 18, 22 and 24 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 17 and 23 temporary but likely to continue.

One post at S. No. 18 reserved for Scheduled Castes candidates. Post at S. No. 18 reserved for Scheduled Castes candidates, if available, but to be treated as unreserved if no suitable Scheduled Castes/Scheduled Tribes candidates are available. Post at S. No. 15 reserved for Scheduled Castes candidate, failing which reserved for Scheduled Tribes candidates. Post at S. No. 22 reserved for Scheduled Tribes candidate but to be treated as unreserved if no such suitable candidate becomes available. Posts at S. Nos. 14 and 24 reserved for Scheduled Castes candidates who alone need apply.

One post at S. No. 13 and post at S. No. 19 reserved for Emergency Commissioned/Short Service Commissioned Officers, who were commissioned in the Armed Forces on or after 1-11-1962 but before 10-1-1968 or who had joined any pre-Commission training before the latter date, but who were commissioned after that date and are released/invalided owing to disability attributable to military service/due to be released, if such suitable candidates are available; otherwise to be treated as unreserved.

1. One Principal Scientific Officer, Defence Research & Development Laboratory, Hyderabad, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 1100—50—1200—100—1500. Age preferably below 45 years. Qualifications essential (i) At least second class degree in Electronics/Telecommunication Engineering of a recognised university or equivalent. (ii) About six years' experience in Gyro Engineering in the analysis, design and development of Gyroscopes, Accelerometers and Missiles Control System of which at least three years must be in a responsible directing and administrative capacity.

2. One Principal Scientific Officer, Defence Research & Development Laboratory, Hyderabad, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 1100—50—1200—100—1500. Age preferably below 45 years. Qualifications essential (i)

ప్రపంచము యొక్క
ప్రప్రథమ డెటర్జెంట్ ఉతికే బార్

సూపర్ 777

హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో



సూపర్ 777 తీరుకు ప్రపంచములో సమతూల్యమైనది
ఇది క్రొత్త పార్ములా. దీనికి ఎక్కువ బట్టలను ఎక్కువ తెల్లగా,
ఎక్కువ శుభ్రముగా ఉతికే సామర్థ్యము ఉన్నది—కఠిన నీళ్లలో
కూడా! దీని ధర మామూలు బార్ సబ్బుల కంటె తక్కువ కూడ!
ఒక క్రొత్త రకపు ఉతికే బార్‌ను వాడడము ప్రారంభించండి—
సూపర్ 777 డెటర్జెంట్ ఉతికే బార్!

shilpi dm 3/74 TEL

జీవిత భీమా సంస్థ పాలసీదారుల లాభము కొరకు ప్రకటించబడినది.

ఎల్ఐసి నుండి, అద్వితీయమైన తగ్గింపు
సదుపాయము, మే 31 వరకు మాత్రమే ఉంటుంది.

సగములో ఆపివేసిన పాలసీ మీ కుటుంబమునకు ఆధారము కాజాలదు

ప్రతిరోజూ ఎల్ఐసి 1200లకు పైగా నిశ్చయముచేసే పాలసీలలోనూ, చాలా మంది రిక్త హస్తాలతో వెళ్ళిపోతారు. ఎందువల్లనంటే అంతమైన పాలసీలు ఎవరికి కూడా లాభము చేకూర్చవు.

మీ పాలసీ ఎలా అంతమవుతుంది?

1. మీకు అదనముగా ఇచ్చిన రోజులలో కూడా మీ ప్రీమియమ్ కట్టకపోతే అది అంతమవుతుంది.
2. విలవ జాకి ప్రీమియమ్ 6 నెలలలోగా వడ్డీతో సహా కట్టకపోతే।

ఆయితే మీరు మీ పాలసీని పునరుద్ధరింపవచ్చును—ఎలాగా?

ఒకవేళ ఎస్యూర్ చేసిన మొత్తము 10,000 రూపాయల దాకా ఉంటే, మీరు మీ పాలసీని, వైద్య పరీక్ష లేకుండానే పునరుద్ధరింపవచ్చును. కాని, ఈ తగ్గింపు సదుపాయము మే 31 వరకు మాత్రమే దొరుకుతుంది.

ఇప్పటిదాకా మీరు ఏ చర్య తీసుకొనక పోయినా, ఈ ప్రత్యేక తగ్గింపులకు ఇంకా సమయము మించిపోలేదు. ఇవి మే 31 వరకూ అమలులో ఉంటాయి.

మీ కుటుంబ భవిష్యత్తు రక్షణకు ఇది సహాయపడుతుంది అని మీకు నమ్మకము కల్గడం వల్లనే మీరు మీ పాలసీని తీసుకున్నారు. కాని తాత్కాలికమైన కష్టాల వలన పాలసీ అంతమైంది.

మీకు అతి ప్రియమైన వారి భవిష్యత్తు రక్షణకొరకు ఈ ప్రత్యేక అవకాశమును పోగొట్టుకొనవద్దు. ఏదైతే మీరు ఈరోజే చేయగలరో దానిని రేపటికి వాయిదా వేయవద్దు!

నేడే మీ పాలసీని రక్షించుకోండి. మీ ఎల్ఐసి ఏజంటును చూడండి, లేదా అతి దగ్గిరైన మా ఆఫీసుకు వెళ్ళండి. ఇప్పుడే—అది చాలా ఆలస్యమవకుండా!

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

mcm/lic/29 tel/r

ఒక్క బినాకా టాప్ మాత్రమే మీకు
సంపూర్ణమైన నోటి రక్షణ
నిస్తుంది

బినాకా టాప్‌లోని ప్రత్యేకమైన పదార్థం ఎలా పని చేస్తుందో చూడండి

ఒక నాకా గిన్నెను తీసుకుని అందులో నీరు పోయండి ఆ నీటిలో పాడి చేసిన లోగ్లు లేక రంగు పౌడర్‌ను చిలకరించండి.

బినాకా టాప్‌ను కొంచెము నీటిలో తడిపి ఈ ద్రావకము యొక్క ఒక బొట్టును నాకు గిన్నె మధ్యలో పెయ్యండి.

మీ మేటుకు మీరే చూడండి, ఎంత వేగంగా బినాకా టాప్ అన్ని వైపులకు వ్యాపిస్తుందో....సులభమును విడగొట్టి, స్వచ్ఛమైన, తేలమైన ఉపరితలాన్ని కల్పిస్తుందో!

బినాకా టాప్ మీ నోటిలో ఈ విధంగా పని చేస్తుంది—దీనిలోని ప్రత్యేకమైన పదార్థం తక్షణం మీ నోటిలో అన్ని మూలలకు చొచ్చుకుని పోతుంది...దంతక్షయ కారకములైన సూక్ష్మ జీవులను నిర్మూలించటానికి...దుర్వాసనను తొలిగించటానికి...మీకు సంపూర్ణమైన నోటి రక్షణ నివ్వటానికి.

బినాకా® టాప్ టూత్ పేస్ట్
సంపూర్ణమైన నోటి రక్షణకు

ARMS-CBT-14-140-TL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

జీవితాంతం విద్య సముపార్జన

—డా. నాయుడమ్మ వివరణ

తిరుపతి, మే 3: లక్ష్యశుద్ధి, దక్షత, ధైర్యం, సౌశీల్యం, క్రమశిక్షణ, కృతనిశ్చయం, ఉత్సాహం, చొరవ, మేధాసంపత్తి, విజ్ఞానం, ఒరిమి విద్యార్థుల సమకూరితే జీవితంలో విజయాన్ని సాధించినట్లేనని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్నాతకోపన్యాసంచేస్తూ శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ వై. నాయుడమ్మ చెప్పారు.

పట్టభద్రులు కావడంతో విద్యా సముపార్జన పూర్తికాదని, జీవితాంతం తెలుసుకొంటూనే ఉంటామని ఆయన అన్నారు.

ప్రస్తుతం నిరాశ నిస్పృహ ఎక్కువగా ఉన్నాయి. హింసాకాండం జీవితంలో ఒక భాగంగా తయారవుతున్నదన్నారు. సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులు కొంతవరకు అందుకు కారణమన్నారు. సాంఘిక రాజకీయపరంగా త్వరితగతిని మార్పుకావాలని యువతరంవారుకోరుతున్నారన్నారు. యువకులక మార్పు అంగీకారయోగ్యంగా ఉంటున్నదన్నారు. పెద్దలు నైతిక విలువలతో వారికి అంతపట్టింపులేదు. ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలను ఎదుర్కొనే విధంగా విద్యార్థుల రూపొందించవలసిన అవసరాన్ని డాక్టరు నాయుడమ్మ వివరించారు. ఉత్పత్తికి దోహదం చేసే విధంగా విద్యార్థుల తయారు చేయాలన్నారు. ఆశించిన సత్ఫలితం సాధనకు మార్పుకు ఎలాంటి మార్పుకు తీసుకురావాలన్నది యోచించవలసి ఉంటుందన్నారు.

ఏడుగురు ప్రముఖులకు డాక్టరేట్ బిరుదులు

భారతీయ వైజ్ఞానిక పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ వై. నాయుడమ్మ సినీ దర్శకుడు శ్రీ బి. నరసింహారెడ్డి, వేషనల్ హెరాల్డ్ ఎడిటర్ శ్రీ చలపతిరావు, శ్రీ ఆర్. కె. నారాయన్, కుమారి యామిని కృష్ణమూర్తి, శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మలకు గౌరవ డాక్టరేట్ పట్టాలు ఇచ్చారు.

ఉపాధ్యక్షుడు డా. జగన్నాథరెడ్డి నివేదిక సమర్పించారు.

ఛాన్సలర్ శ్రీ భండూభాయ్ దేశాయ్ అధ్యక్షత వహించారు. స్వ.వి.

రాష్ట్ర పరిపాలనా నిర్వహణ సర్వీసు: ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మే3: రెవిన్యూశాఖనుంచి 50శాతం మంది ఆఫీసరులు, మిగిలినవారు ఇతర శాఖలనుంచి వుండేట్లుగా, రాష్ట్ర పరిపాలనా నిర్వహణ సర్వీసును— స్టేట్ అడ్మిని స్ట్రేటివ్ సర్వీస్— ఏర్పాటు చేయాలని సంకల్పించబడిందని, ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్య కార్యనిర్వాహక (గెజెట్) సర్వీసుల సంఘం వార్షిక సర్వసభ్యసమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఆఫీసర్ల కోర్కెలు గురించి వచ్చేడిపి మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయాలు జరుపగలరని తెలియజేశారు.

పంచాయితీ రాజ్య వ్యవస్థలో కొంతనిరుత్సాహం, ఆశాభంగం, పుస్పష్టతకీ, ఇంకా కొందరు జిల్లా పరిషత్తు కార్యదర్శులు, బి. డి. ఒ. లు మిషనరీ సేవా తత్పరతతో పని చేస్తున్నారని శ్రీ వెంగళరావు అన్నారు.

ఇంకా కొంతమంది ప్రజలకి పంచాయితీ రాజ్య వ్యవస్థపైన ఆశలుపుస్పవనీ అందులోని లోపాలు సర్దుబాటు చేసి, వ్యవస్థ పటిష్టం చేయాలని ప్రభుత్వం ఆతురతతో వుందని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

పంచాయితీ రాజ్య వ్యవస్థ వ్యవహరించుతున్న తీరుని సమీక్షించి వ్యవస్థని పునరుజ్జీవింప చేసేందుకు అవసరమయిన చర్యలు గైకొనుటకు, ఆవసరం అయితె పంచాయితీ సమితుల, జిల్లా పరిషత్తు చట్టాన్ని సవరణ చేయటం ద్వారా అట్టి చర్యలు గైకొనుటకు త్వరలో అందుకు సంబంధించినఆఫీసరు తదితరుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి వివరించారు.

—:o:—

విద్యుత్ బోర్డుచే ఇంధనం సర్చార్జి విధింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 3: అన్నిరకాల యింధనాల ధరలు పెరిగినందున, హైటెన్షన్ విద్యుచ్ఛక్తి వాడకం దారులపై "ఇంధనం సర్చార్జి" విధించాలని ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు సంకల్పించింది.

బోర్డు కార్యదర్శి నేటి సాయంత్రం ఒక పత్రికా ప్రకటన ద్వారా ఈ విషయంతెలియజేస్తూ ఈ సర్చార్జి విధించబడే తేదీతర్వాత ప్రకటించబడుతుందని తెలిపారు.

లైసెన్సీలుకాని వారికి విద్యుత్ సరఫరాకు షరతులను కొన్ని సవరణలను బోర్డు ప్రకటించింది. ఈ సవరణలు జూన్ 1వ తేదీ నుంచి అమలులోకి వస్తాయి. జూన్ నెల నుంచి జరిగే వినియోగానికి కొత్తరేట్లు వర్తిస్తాయి.

రైల్వే సమ్మె: సంఘ్ వైఖరి

గుంటూరు, మే 3: తమ సంఘం సభ్యులకు సమ్మె పిలుపు ఇవ్వడానికి ముందు, బోనస్ చట్టసవరణకు సంఘం నిర్ణయం కోసం వేచి చూడాలని భారతీయ రైల్వే ఉద్యోగుల సమాఖ్య (ఐ. ఎన్. టి. యు. సి.) కు చెందిన దక్షిణ రైల్వే ఉద్యోగుల సంఘ కార్యాచరణ మండలి నిశ్చయించింది. అయితే ఎలాంటి పరిస్థితిలోను ఈ నెల 8 నుంచి సమ్మె ప్రారంభం కాదని పేర్కొన్నారు.

—:o:—

గుడివాడ ఎన్. జి. వోల సంఘం

గుడివాడ, మే 3: గుడివాడ లాయర్లు ఎన్. జి. వోల సంఘానికి 74—76 సంవత్సరాలకి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షులుగాను, ఉపాధ్యక్షులుగ శ్రీ సి.హెచ్. పూర్ణచంద్రరావు, శ్రీ ఎస్. ఎ. ప్రసాదరావు, జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీ టి. నాగేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీ బి. టెచ్.యు. భాస్కరరావుశర్మ, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ జి. ఉమాకాంతం, కోశాధికారిగా శ్రీ జి. సి.హెచ్. వెంకటరత్నం ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

ఎన్. జి. వోలు నిన్న మే దినోత్సవం జరుపుకున్నారు. సీనియరు వక్తలు మే దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు. (స్వ.వి.)

—:o:—

జాలరులకు నైలాన్ దారం

శ్రీకాకుళం, మే 3: రణస్థలం సమితిలోని జీరుపాలెం గ్రామంలో శ్రీ జి. శ్రీరాములు నాయుడుఅధ్యక్షతన జరిగినసభలో జాలరులకు నగదు, నైలాన్‌పలదారం, సింథటిక్ త్రాళ్లు మధ్యతరహా ఇరిగేషను మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు అందచేశారు.

జాలరులలో దారిద్ర్య నిర్మూలనకు ప్రభుత్వంకృషి చేస్తున్నదని మంత్రి చెప్పారు. ఎస్. హెచ్. డి. ఎ. ప్రాజెక్టు అధికారి శ్రీ కె. ఎస్. శర్మ ప్రసంగిస్తూ రవాణాకోసం జాలరులకు రవాణా శకటం సౌకర్యంకలుగచేయాలనికోరారు. కలెక్టరు, సూపరింటెండెంట్ స్థానిక శాసనసభ్యులు మంత్రితోటు ఉన్నారు. (స్వ. వి.)

కావలెను

తెలుగు లెక్కలలోఅనుభవముండి డిపాజిట్ కట్టగల మద్రాసునివాసిఅగు స్త్రీ లేక పురుష క్యాషియర్ కావలెను. అభ్యర్థులుస్వదస్తూరితో వ్రాసిన దరఖాస్తు, సర్టిఫికెట్లతోపాటు 5.5.1974 ఆదివారం ఉదయం 9 నుండి 12 గంటల మధ్య క్రింద కనవరచిన అడ్రసుకు ఇంటర్వ్యూకు హాజరుకావలెను. స్పెస్టిక్ ఏజన్సీ, 165, గోవిందప్పనాయక వీధి, మదరాసు—1.

మార్దంగికులు కావలెను

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ 'పేరిని శివతాండవం' తరగతులను 1974 జులై 15 నుండి 6 నెలలపాటు నిర్వహిస్తున్నది. ఈ నృత్య సంప్రదాయ మృదంగ వాద్యం నేర్చుకొనడానికి అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.

అర్హతలు: కర్ణాటక సంప్రదాయములోగాని భరతనాట్య సంప్రదాయములో గాని, భాగవత సంప్రదాయములోగాని, తూర్పు భాగవత సంప్రదాయములోగాని అనుభవమున్నవారు దరఖాస్తును పెట్టుకోవచ్చును.

ఆరు నెలల శిక్షణ కాలములో నెలకు రు. 200లు చొప్పున స్కాలర్‌షిప్ ఇవ్వబడుతుంది. వయసు 35 సంవత్సరముల లోపు వుండాలి. ట్రయినింగ్ అయిన తర్వాత భారతదేశంలో, విదేశాలలో అకాడమి ఏర్పాటు చేసే ప్రోగ్రాములలోఅవకాశంయివ్వబడుతుంది.

స్పెషల్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్—500004కుజు 515లోగా దరఖాస్తు తెల్లకాగితముమీద వ్రాసివంపవలెను.

జె. బాపురెడ్డి
స్పెషల్ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారెస్టు డిపార్టుమెంటు

అడవి ఫలసాయముల వేలం

శ్రీకాకుళం ఫారెస్టు డివిజనుకు చెందిన గుగ్గిలం, పోల్ & స్మాల్ టింబరు, వంటచెరకు, ఫాగట్ వుడ్ కూపులు, వగయిరా సం 1974—75 రం నకు తే 9—5—74ది ఉదయం 11 గంటలకు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసు ఆవరణలో శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు వారు, లేక వారిచే నియమింపబడిన వారు బహిరంగవేలం చేయుదురు. వేలం గుత్తల పూర్తి వివరముల వేలం నోటీసు షరతులు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు వారినుండి ఆఫీసు దినములలో ఆఫీసు పనిచేయు కాలమందు, స్వయముగాగాని, పోస్టుద్వారాగాని తెలిసికొనవచ్చును.

(సం) ఆర్. అప్పారావు
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
శ్రీకాకుళం.

పాలసీ పోయినది

లైఫ్‌ఇన్సూరెన్సు కార్పొరేషన్‌ఆఫ్‌ఇండియా మచిలీపట్నం డివిజన్ ఆఫీసు: శ్రీ నల్లమోతు కోటేశ్వరరావుగారి జీవితముపై ఎల్.ఐ.సి.ఆఫ్ ఇండియా మచిలీపట్నంవారు జారీచేసిన నెం. 36385066రు పాలసీపోయినట్లునోటీసు వచ్చినందున నేటినుండి ఒకనెలలోగాఎట్టిఆక్షేపణలురానిచో సరెండరువిలువ చెల్లించబడును.

(సం)ఎన్.టి.రాజు,సీనియర్‌డివిజన్‌మేనేజరు,
మచిలీపట్నం. తేది: 3.5.1974.

బి-టెక్స్
తెలుపు ఆయింట్‌మెంట్
తామర, దురద, చలి వలన కలిగే పగుళ్లు, చిడుము మరియు మొటిమలకు
బి-టెక్స్, నవశక్తి (బొంబాయి)

సముఖులు ప్రశంసించిన
రతిరహస్య విజ్ఞాన చిత్రం!

* విజ్ఞాన దాయకమైన ప్రయోజన కరమైన చిత్రం "గుప్తజ్ఞాన్" ఇందులో అసభ్యత ఏమీ లేదు.
శ్రీ ఎ. బి. వాజపాయ్, M. P.
జనసంఘ నాయకుడు

* శ్రీ ఆదర్శ్ ఒక ఆదర్శవంతమైన విషయం పై ఆదర్శప్రాయంగా నిర్మించిన చిత్రం 'గుప్తజ్ఞాన్'
—శ్రీ కేదార్‌నాథ్ సింగ్
కేంద్రపార్లమెంటరీ వ్యవహారాల డిప్యూటీ మంత్రి

గుప్తజ్ఞాన్

ప్రప్రథమ రతిరహస్య విజ్ఞాన చిత్రం!
మే 10 విడుదల!
పూర్ణా రిలీజ

V.V.D కొబ్బరి నూనె

వి.వి.డి. కొబ్బరి నూనె, తలవెంట్రుకలు పొడుగ్గా, బలంగా, అందంగా పెరగడానికి సహాయపడుతుంది; మీ జుత్తు నల్లగా, తుమ్మెకాయలాగ నిగనిగలాడుతూ, మిమ్ములను ఆకర్షవంతులుగా చేస్తుంది. ప్రతిరోజు వి.వి.డి. కొబ్బరి నూనెనే వాడండి. అన్ని ప్యాకింగులు ఆగ్‌మార్క్ కలవి.

వి.వి. ధనుష్కోడి నాడార్ అండ్ సన్స్
91, సౌత్ రాజా స్ట్రీట్, టుటికొరిన్-628001

EP.VVD-17

నరముల బలహీనతగలవారికి విడలు లేనివారికి శుభవార్త!

మొండి వ్యాధుల చికిత్సకు నాడీ ప్రవీణులు డాక్టర్ ఎన్ ఎస్. రావు, గారిని సంప్రదించండి.

సంప్రదించుటకు కొన్ని ముఖ్య వ్యాధులు:— కడుపు నొప్పి, తలనొప్పి, చక్కెర వ్యాధి, ఉబ్బసం, మూర్ఛలు, రక్తప్రసారం ఎక్కువ, తక్కువ, సొమ్ములు, చర్మవ్యాధులు, మొలలు, నరాలలో బలహీనం, మేహవ్యాధులు, స్త్రీల ఋతువ్యాధులు, పిల్లలు లేనివారు, లావుపాటివారు, సన్నగావున్నవారు, అన్ని రకాల బలహీనతలు సంప్రదించవచ్చును.

ఈ దిగువ సెంటర్లలో పర్యటన కార్యక్రమము జరుగును :—

ఈ నెల 5వ తేదీ: సంధ్యాల : ద్వారకాలాడ్జి, 6వ తేదీ: కడప: ద్వారకా లాడ్జి, 7వ తేదీ: తిరుపతి: భీమాస్ లాడ్జి, 8వ తేదీ కాళహస్తి : రామాస్ కేఫ్, 9వ తేదీ: చిత్తూరు : ఎస్. ఎస్. ఆర్. లాడ్జి, 10వ తేదీ మదనపల్లి:-శ్రీ లాడ్జి. 11, 12. తేదీలు : బెంగుళూరు: నియో పైనూర్ కేఫ్, కెంప గౌడ రోడ్: 13వ తేదీ: అనంతపూర్ : శాంతి నివాస్ రిట్రెటింగ్ రూమ్సు, 14, 15, తేదీలు : కర్నూలు : న్యూ వుడ్‌లాండ్స్ హోటల్. 16 నుండి 21వ తేదీవరకు : హైదరాబాద్. 22వ తేదీ: ఖమ్మం: శేషమహల్ లాడ్జి, 23వ తేదీ: వరంగల్: నటరాజ హోటల్.

వ్యాధిని బట్టి చార్జీ చేయబడును.

ఉ. 9 గంటల నుండి సా. 5 గంటల వరకు సంప్రదించ వచ్చును.
హెచ్.ఒ. అడ్రెసు : నాడీ ప్రవీణ డా. యస్. ఎస్. రావు, ఎమ్.బి.బిఎస్.

రావూస్ ప్రొడక్ట్స్,
6—2—961. కైరతాబాదు, హైదరాబాదు —4. ఫోన్ : 38498.

ఈ రోజుకి మీ శారద మిమ్మల్ని కలిసి సంవత్సరం అయ్యింది. సంవత్సరం నుండి మీరు నాపట్ల చూపుతున్న ఆదరణకు ఆత్మీయతకు నాకృతజ్ఞతాభివందనలు.
మీ
'శారద'

అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్
శారద

జోతి రిలీజ్

ఈ నెల 10వ తారీకున ప్రారంభం కానున్న నాజీవిత కథలో మరో విన్నూత్నమైన పాత్ర ధరించి త్వరలో మిమ్మల్ని కలవడానికి వస్తున్నాను.
నమస్కృతులతో
మీ
'ఊర్వశి'

అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్
ఊర్వశి
కలర్
దర్శకత్వం కె.బాపయ్య
నిర్మాత మీ రాఘవరావు

SARADA